వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
గురువారం16, మార్చి, 2023 16 పేజీలు

## నాణ్యమైన వస్తువును ఎంపిక చేసుకోవడం ప్రాథమిక హక్కు




జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య 16లో..

# డిసిసిబి అధికారుల నిర్వాకం

తండ్రి అప్పుకోసం కొడుకు ఇంటిపై దాడి

వాయిదాల కోసం వస్తువుల జప్తుకు యత్నం

ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన

సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన వీడియో





గూడూరు, మార్చి 15, ప్రభాతవార్త

బ్యాంకు నుండి తండ్రి తీసుకున్న అప్పు తీర్చడం లేదంటూ కొడుకు ఇంటిపై సదరు బ్యాంకు అధికారులు దాడి చేసి హంగామా చేసిన సంఘటన గూడూరు మండలంలో ఆలస్యంగా వెలుగు చూసింది. ఇంట్లో వస్తువులు, ఇంటి తలుపులు జప్తు చేసేందుకు బ్యాంకు సిబ్బంది ప్రయత్నిస్తున్న దృశ్యాలను వీడియో తీసిన కొందరు మూడు రోజుల తర్వాత దానిని సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో విషయం వైరల్ అయింది. బ్యాంకు అధికారుల వెంట వెళ్లిన కొందరు వ్యక్తులే ఈ వీడియోలు లీక్ చేసినట్లు తెలుస్తుండగా మొత్తానికి ఈ సంఘటన చర్చనీయాంశంగా మారింది.

2 లో..

# రాజకీయంగా దెబ్బకొట్టేందుకే నాపై ఆరోపణలు

ఎమ్మెల్యే రాజయ్య కంటతడి

2 లో..



జనగామ, ప్రభాతవార్త :

లైంగిక వేధింపు ఆరోపణల విషయంలో ఇటీవల వార్తల్లోకెక్కిన స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే బీఆర్ఎస్ సీనియర్ నేత తాటికొండ రాజయ్య ఓ వేడుకలో భావోద్వేగానికి లోనయ్యారు. కరుణాపురంలో బుధవారం జరిగిన ఓ చర్చ ఫాదర్ పుట్టిన రోజు వేడుకలకు ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసేటప్పుడు ఎమ్మెల్యే భావోద్వేగానికి లోనయ్యారు. కేక్ ముందు కూర్చుని వెక్కివెక్కి ఏడ్చేశారు. తనపై లైంగిక వేధింపుల ఆరోపణలు రావడంతో తీవ్రంగా కలత చెందానని చెప్పారు. రాజకీయంగా ఎదుర్కోలేక వచ్చే ఎన్నికల్లో తనకు పోటీగా నిలుచుని గెలవలేమని ఇలాంటి నీచానికి దిగజారారని మండిపడ్డారు. కూతురు వయస్సున్న మహిళను అడ్డుపెట్టుకుని తనపై బురద జల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఉద్యమ దివిటీకి మార్కెట్ పగ్గాలు



జనగామ వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా బాల్దె సిద్దిలింగం నియామకం

చైర్మన్ పీఠంపై నిన్నటిదాకా భార్య.. నేటి నుంచి భర్త

ఉద్యమ నేపథ్యంతోనే భార్యభర్తలకు దక్కిన ప్రాధాన్యం

స్వరాష్ట్ర సాధన పోరులో తెగించి కొట్లాడిన దంపతులు

రెండు దశాబ్దాల ప్రజాప్రస్థానంలో వెతుక్కుంటూ వచ్చిన పదవులు

2 లో..

## ఎసిబికి చిక్కిన మార్కెట్ ఈఈ



వరంగల్ ప్రభాతవార్త : వరంగల్ కూరగాయల మార్కెట్ ఈఈ సిరాజ్ మోహియుద్దీన్ బుధవారం ఎసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. పరకాలలోని మార్కెట్ అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లుల చెల్లింపు విషయంలో కాంట్రాక్టర్ వెంకట శైలేంద్ర నుంచి 65వేల రూపాయలు డబ్బులు డిమాండ్ చేస్తూ 30వేలకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఈ మేరకు సదరు కాంట్రాక్టర్ ఎసిబి అధికారులను ఆశ్రయించి దీంతో సంబంధిత ఎసిబి అధికారులు ప్రణాళికా బద్దంగా డిఎస్పీ సుదర్శన్ ఆధ్వర్యంలో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ప్రస్తుతం పాత గ్రేన్‌మార్కెట్ ఈఈ కార్యాలయంలో ఈ దాడులు చర్చనీయాంశంగా మారడం సంభందిత అధికారులను కలవరానికి గురిచేస్తోంది.

## బాల వికాస స్వచ్ఛంద సంస్థలో ఐటీ దాడులు



ప్రభాతవార్త ప్రతినిధి– హన్మకొండ


వరంగల్‌లో మరోసారి ఐటీ సోదాల కలకలం రేపాయి.వరంగల్ బాల వికాస స్వచ్ఛంధ సంస్థ,అనుబంధ సంస్థలకు సంబంధించిన రికార్డులను ఐటీ అధికారులు బుధవారం ఉదయం నుంచి తనిఖీచేస్తున్నారు.తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 40 ప్రాంతాల్లోని స్వచ్ఛంధ సంస్థలపై ఐటీ అధికారులు ఏకకాలంలో దాడులు నిర్వహిస్తున్నారు. 2లో..

# డిసిసిబి అధికారుల నిర్వాకం

(మొదటి పేజీ తరువాయి..)

రైతు సంక్షేమం పేరుతో ప్రభుత్వమే ఒకపక్క రైతుల రుణాలను మాఫీ చేసే చర్యలు తీసుకుంటున్న పరిస్థితుల్లో అప్పుల వసూలు కోసం బ్యాంకు అధికారులు దౌర్జన్యకరంగా వ్యవహరించడం మండల వాసులను ఆశ్చర్యానికి గురిచేస్తున్నది. ఈ సంఘటన మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని మదనాపురం గ్రామంలో జరిగింది. బ్యాంకు అధికారులు వ్యవహరించిన తీరు తనను మనస్తాపానికి గురి చేసిందని బాధితుడైన ఆ గ్రామ మాజీ సర్పంచ్ భర్త గుగులోతు వీరేందర్ బుధవారం పోలీసులకు కూడా ఫిర్యాదు చేసారు. వివరాలిలా ఉన్నాయి. మదనాపురం గ్రామానికి చెందిన గుగులోతు మోహన్ అనే గిరిజన రైతు రెండు సంవత్సరాల క్రితం భూమి తనఖా పెట్టి (ల్యాండ్ మార్టగేజ్) గూడూరు డిసిసిబి బ్రాంచ్ నుండి రూ.4.50 లక్షలు అప్పుగా తీసుకున్నాడు. అందులో కొంత మొత్తాన్ని కిస్తుల కింద కట్టిన మోహన్ ఆ తర్వాత కిస్తులు చెల్లించకపోవడంతో బ్యాంక్ అధికారులు తమ రికవరీలో భాగంగా ఈనెల 10న పోలీసులతో కలిసి మదనాపురం వెళ్లారు. మోహన్ కొడుకైన ఆ గ్రామ మాజీ సర్పంచ్ భర్త వీరేందర్ ఇంటికి వెళ్లి అప్పు చెల్లించాలంటూ నిలదీసారు. ఆ సమయంలో వీరేందర్ ఇంట్లో లేకపోవడంతో ఇంటి తలుపులతో పాటు ఇంట్లోని కొన్ని వస్తువులు జప్తు చేసేందుకు ప్రయత్నించారు. ఈలోగా విశయం తెలుసుకున్న వీరేందర్ ఇంటికి చేరుకొని వారితో వాగ్వివాదానికి దిగడంతో బ్యాంకు అధికారులు తమ ప్రయత్నాన్ని విరమించుకొని వెనుదిరిగినట్లు తెలిసింది. అయితే ఇంటి తలుపులు తీస్తున్న దృశ్యాలను బ్యాంకు అధికారులతో వెళ్లిన కొంతమంది తీసిన వీడియోలను మూడు రోజుల తర్వాత ఈనెల 14న సోషల్‌మీడియాలో పోస్టు చేయడంతో అది వైరల్‌గా మారింది. కాగా తన ఇంటి వద్ద జరిగిన వ్యవహారం బయటకు రావడంతో వీరేందర్ బుధవారం పోలీసులను ఆశ్రయించారు. బ్యాంకు నుండి అప్పుతీసుకున్న తండ్రి కిస్తుల ప్రకారం రూ.60వేలు బ్యాంకుకు చెల్లించడని, ఆ తర్వాత అతని ఆరోగ్యం దెబ్బతినడంతో ఆసుపత్రుల చుట్టు తిరగడంతో కిస్తులు కట్టడంలో ఆలస్యం జరిగిందని, తమ పరిస్థితిని అర్థం చేసుకోకుండా తాను ఇంట్లో లేని సమయంలో ఇంటిపైకి వచ్చి వస్తువులు జప్తు చేసే ప్రయత్నం చేసారని, తన కుటుంబాని కించపరచే విధంగా వ్యవహరించారని, బ్యాంకు అధికారులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసాడు. కాగా దీనిపై పోలీసు అధికారులు కూడా విచారణ జరుపుతున్నట్లు తెలిసింది. వీరేందర్ ఫిర్యాదు చేసింది వాస్తవమేనని, బ్యాంకు అప్పుల రికవరీ కోసం బ్యాంకు అధికారులు చట్టప్రకారం చేపడుతున్న చర్యలకు తమ సహకారం కోరడంతో మదనాపురం గ్రామానికి పోలీసులు వెళ్లాల్సి వచ్చిందని ఎస్ఐ సతీష్ తెలిపారు. ఇదిలా ఉండగా ఈ వ్యవహారంపై బ్యాంకు అధికారుల నుండి కూడా వివరణ కోరేందుకు బుధవారం ప్రయత్నించగా గూడూరు డిసిసిబి మేనేజర్ స్పందించలేదు.

## ఉద్యమ దివిటీకి మార్కెట్ పగ్గాలు





ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జనగామ వ్యవసాయ మార్కెట్ పట్టం తెలంగాణ ఉద్యమ దివిటీ, బీఆర్ఎస్‌పార్టీ సీనియర్ నాయకులు బాల్దె సిద్దిలింగంకు దక్కింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీచేసింది. జిల్లా కేంద్రంలోని ప్రతిష్టాత్మక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నిన్నటి దాకా ప్రస్తుత చైర్మన్ సతీమణి బాల్దె విజయ కొనసాగగా తాజాగా జరిగిన రిజర్వేషన్ మార్పుల్లో మళ్లీ ఈసారి భార్యస్థానంలో భర్త సిద్దిలింగం చేతికి మార్కెట్ పగ్గాలు వచ్చాయి. ఇలా మార్కెట్ పగ్గాలు వరుసగా భార్య తరువాత భర్తకు దక్కడం ఉమ్మడి వరంగల్‌జిల్లాలోనే తొలిసారి కావడంతో చారిత్రాత్మకంగా నిలిచిపోనుందని జిల్లా రైతాంగం హర్షం వ్యక్తం చేస్తోంది.

**విధేయతకు దక్కిన ప్రాధాన్యత..:**

జనగామ మండలం పెంబర్తికి చెందిన బాల్దెసిద్దిలింగం టీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి తన భార్య విజయతో కలిసి ఉద్యమ బావుటా ఎగురవేశారు. ప్రత్యేక రాష్ట్రసాధనకోసం తమ చిన్న పిల్లలను సైతం ఇంటిల్లిపాది వదిలి రోడ్లెక్కి ధర్నాలు, రాస్తారోకోలు, రైల్‌రోకోలు నిర్వహించి పోలీసుల చేత లాఠీదెబ్బలను రుచి చూశారు. ఉద్యమకాలంలో చేసిన రైల్‌రోకోలో సిద్దిలింగంతోపాటుగా ఆయన భార్య విజయపై రైల్వేపోలీసులు కేసునమోదు చేసి జైల్లో వేశారు. స్వరాష్ట్ర సాధనకోసం అనేక ఉద్యమ పోరాటాల్లో కీలక భూమికను పోషించిన ఉద్యమ దంపతులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయక తెగించి కొట్లాడి రాష్ట్రస్థానలో ముందు నిలిచారు. మొదటి నుంచి జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి నమ్మకస్తులుగా ఉంటూ ఆయన వెంటే నడిచారు. తెలంగాణ స్వరాష్ట్ర సాధన అనంతరం టీఆర్ఎస్ బలోపేతానికి నిద్రాహారాలు మాని తిరుగులేని పార్టీగా పునాదులు వేయడంలో ఉద్యమదంపతులు విజయసిద్దిలింగం పాత్ర కీలకంగా పనిచేసింది. ఆ తరువాత వచ్చిన పంచాయతీ ఎన్నికల్లో ఉద్యమ కెరటంగా గుర్తింపు పొందిన బాల్దె విజయను ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి పెంబర్తినత సర్పంచ్‌గా నిలబెట్టి అఖండ విజయాన్ని తెచ్చిపెట్టారు. ఆ తరువాత మరుసటి ఎన్నికల్లో పెంబర్తి సర్పంచ్‌గా బాల్దె సిద్దిలింగంకు అవకాశం ఇవ్వడంతో భారీ మెజార్టీతో సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. జనగామ మండలం జడ్పీటీసీ స్థానానికి బీసీ మహిళ రిజర్వు కావడంతో విజయకు జడ్పీటీసీ టికెట్ ఇచ్చి విజయతీరాలకు చేర్చారు. అనంతరం 2020లోజనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పీఠానికి బీసీ మహిళ రిజర్వు కావడంతో ఆ పీఠం విజయను వరించింది. రెండేళ్లపాటు మార్కెట్ చైర్‌పర్సన్‌గా సమర్థవంతంగా బాధ్యతలు చేపట్టిన విజయ పదవీకాలం ముగియడంతో ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, తాటికొండ రాజయ్యలు ఆమెస్థానంలో సిద్దిలింగంకు మార్కెట్ పగ్గాలు అప్పగించడం గమనార్హం.

**చరిత్రపుటల్లో ఉద్యమ దంపతులకు ప్రత్యేక పేజీ..:**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గాల నియామక చరిత్రలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా ఉద్యమ దంపతులు విజయసిద్దిలింగం చరిత్ర పుటల్లో ప్రత్యేక పేజీని లిఖించుకోవడం గమనార్హం. అనేక ప్రాంతాల్లో ఒకే వ్యక్తి రెండు పర్యాయాలు చైర్‌పర్సన్‌గా పనిచేశారే తప్ప వరుసగా భార్యభర్తలు ఒకరి తరువాత మరొకరు మధ్యలో ఎలాంటి గ్యాప్ లేకుండా ఎక్కడ కూడా పదవులు నిర్వహించిన దాఖలాలు లేవు. కానీ జనగామ వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్‌గా ఒక పర్యాయం భార్య విజయ, మరో పర్యాయం భర్త సిద్దిలింగం పదవులు దక్కించుకోవడంపట్ల జిల్లా రైతాంగంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. గడిచిన రెండేళ్లుగా రైతుల పక్షపాతిగా నిరంతరం కృషి చేస్తూ మార్కెట్ అభివృద్దికి పాటుపడ్డ విజయ సమర్థవంతంగా పనిచేశారు. కరోనా కష్టకాలంలో సైతం భార్యభర్తలు ఇద్దరూ రైతులకోసం శ్రమించారు. ఐతే ప్రస్తుతం మార్కెట్ పీఠం బీసీ జనరల్‌కు రిజర్వు కావడంతో చైర్‌పర్సన్‌గా సిద్దిలింగం నియామకం కావడం విజయ సమర్థవంతమైన పనితీరుకు కొలమానంగా నిలిచింది.






## బాల వికాస స్వచ్ఛంద సంస్థలో ఐటీ దాడులు

(మొదటి పేజీ తరువాయి..)

ఇందులో భాగంగానే ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే ప్రముఖమైన బాల వికాస స్వచ్ఛంధ సంస్థ ప్రధాన కార్యాలయమైన హన్మకొండ జిల్లా కాజీపేట ఫాతిమానగర్‌లోని కార్యాలయంలో బుధవారం తెల్లవారు జాము నుంచే ఐటీ అధికారులు దాడులు నిర్వహిస్తున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బాల వికాస సంస్థకు సంబంధించిన ముఖ్య కార్యాలయాల్లో దాడులు జరుగుతున్నట్లుగా తెలుస్తోంది.

రాజకీయంగా దెబ్బకొట్టేందుకే

## నాపై ఆరోపణలు

(మొదటి పేజీ తరువాయి..)

దమ్ముంటే తనపై పోటీ చేసి గెలవాలని తన ప్రత్యర్థులకు రాజయ్య సవాల్ విసిరారు. ప్రత్యర్థుల కట్రలను ఛేదించి వచ్చే ఎన్నికల్లో ఐదోసారి భారీ మెజీరిటీతో గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. స్టేషన్ ఘన్‌పూర్‌లో తనపై జరుగుతున్న కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. స్టేషన్ ఘన్‌పూర్‌లో తనపై జరుగుతున్న కుట్రలను, దిగజారుడు రాజకీయాలను గమనించి వచ్చే ఎన్నికల్లో వారికి బుద్ది చెప్పాలని ఎమ్మెల్యే రాజయ్య నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు.

## ఇంటర్ పరీక్షలకు 27 మంది విద్యార్థులు గైర్హాజరు

**-మొదటిరోజు పరీక్షలు ప్రశాంతం**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ప్రారంభమయిన ఇంటర్ మీడియట్ ప్రథమ సంవత్సర పరీక్షలకు 282 మంది విద్యార్థులకు గాను 255 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. కాగా 27 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు కళాశాల ఛీఫ్ సూపరింటెండెంట్ ఎల్.వెంకటేశ్వర్లు, డిపార్టుమెంటల్ అధికారి కే.గరుడచలం విలేకర్లకు తెలిపారు. గురువారం ఇంటర్‌మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభం అవుతాయని, ఒక్కనిమిషం ఆలస్యం అయినా పరీక్షా కేంద్రంలోనికి ప్రవేశం ఉండదని వారు తెలిపారు. ఇదిలా ఉండగా బుధవారం జరిగిన ఇంటర్‌మీడియట్ ప్రథమ సంవత్సర పరీక్షా కేంద్రాన్ని దుమ్ముగూడెం తహసిల్దార్ కే.చంద్రశేఖర్, సీ.ఐ దోమల రమేష్, పరిశీలించారు.


## దళిత మహిళను వేధించిన ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

హన్మకొండ ఎమ్మెల్యే ఒక దళిత మహిళను వేధించిన సంఘటనలో రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని దళిత హిందూ మాలనాడు వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు జెట్టి వెంకటరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని కే.దంతెనం గ్రామంలో జరిగిన ఆ సంఘ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ .. రాష్ట్రంలో దళితుల మీద, దళిత మహిళ మీద దురాక్రమణలు జరుగుతుంటే ప్రభుత్వం చూస్తూ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, హన్మకొండలో జరిగిన సంఘటనపై ఎమ్మెల్యేపై ఇంతవరకు చర్యలు తీసుకోకపోవడం అన్యాయమని అన్నారు. బిజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ గురించి మహిళా లోకం, ప్రజాస్వామ్యం అని గొంతు చించుకుంటుందని, ఇప్పుడు దళిత మహిళకు ఇంత అన్యాయం జరిగితే ఒక మహిళా సంఘం కూడా మాట్లాడకపోవడం అనుమానాలకు తావిస్తుందని ఆయన అన్నారు. దళిత మహిళను వేధించిన హన్మకొండ ఎమ్మెల్యేపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముత్యాల హనుమంతరావు, బిజేపీ మండల అధ్యక్షుడు తెల్లం శేఖర్, కుర్సం వసంతరావు, కుర్సం నాగమణి, రాణి పాల్గొన్నారు.

## పంచాయతీ ట్రాక్టర్ దగ్ధం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



మండల పరిధిలోని తాళ్ల గొమ్మూరు పంచాయతీ కార్యాలయానికి చెందిన ట్రాక్టర్‌కు గుర్తు తెలియని వ్యక్తులు మంగళవారం రాత్రి నిప్పు పెట్టారు.మంటలు ఎగిసిపడటంతో స్థానికులు గుర్తించి సర్పంచ్ ఉప సర్పంచ్‌లకు సమాచారం అందించి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించి మంటలు అర్పించినట్లు తెలిపారు. పంచాయతీ సర్పంచ్ పుల్లారావు, సెక్రటరీ మురళి, ఫిర్యాదు మేరకు బూర్గంపహాడ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య



**మల్హర్‌రావు, మార్చి 15, ప్రభాతవార్త**

భర్త, అత్త మామల వేధింపులు తట్టుకోలేక ఓ వివాహిత ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడిన సంఘటన మండలంలోని కొయ్యూరు గ్రామ పంచాయతీ పరిధిలో గల పివి గనర్‌లో బుధవారం చోటుచేసుకుంది. కొయ్యూర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..గ్రామానికి చెందిన గుంటి శిరీష(21) అనే వివాహిత ఇదే గ్రామానికి చెందిన గుంటి రవి కుమార్‌లు గత రెండు సంవత్సరాల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వీరికి ఏడాది వయస్సు గల కూతురు ఉంది. తరచూ భర్త రవి కుమార్ అనుమానపు వేధింపులకు తోడు అత్త మల్లేశ్వరి, మామ రాజయ్యల వేధిపులు తోడు కావడంతో ఈనెల 12న ఉదయం ఇంటి నుంచి వెళ్లి పోయింది. సాయంత్రం అయిన శిరీష ఇంటికి రాకపోవడంతో చుటూటన పక్కల వెతికిన ఫలితం లేకపోవడంతో కొయ్యూర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఈక్రమంలో బుధవారం పివి నగర్ గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో ఓచెట్టుకు ఉరి వేసుకొని ఉన్నట్లు గ్రామస్థులు పోలీసులకు సమాచారం అందించారు. కొయ్యూరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. భర్త, అత్త మామల వేధింపులతోనే శిరీష ఆత్మహత్యకు పాల్పడినట్లుగా మృతురాలి సోదరుడు పెద్ది గంగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొయ్యూర్ ఎస్ఐ వడ్లకొండ నరేష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కాగా శిరీష వివాహం జరిగి రెండు సంవత్సరాల లోపే కావడంతో తహశీల్దార్, ఎస్ఐ సమక్షంలో పంచనామా నిర్వహించారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి: ఎమ్మెల్యే

**ఖానాపురం, మార్చి 15, ప్రభాతవార్త**

మహిళలు అన్ని రంగాల్లో రానించినప్పుడే వారి కుటుంబాల్లో అభివృద్ధి సాధ్యపడుతుందని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఖానాపురం మండల స్థాయి మహిళా క్రీడోత్సవాల్లో మొత్తం 850 మంది పాల్గొనగా వారికి ఎమ్మెల్యే బహుమతుల ప్రధానం చేశారు. ఈ సంవతర్భంగా వారు మాట్లాడుతూ మహిళా క్రీడోత్సవాల్లో మండల స్థాయిలో గెలుపొందిన రన్నర్స్, విన్నర్స్ టీమ్స్ అందరికీ కొద్ది రోజుల క్రితం నర్సపేట పట్టణ కేంద్రంగా బహుతులు ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. ఊహించని స్థాయిలో ఎక్కువ మంది మహిళలు పాల్గొన్న తీరు అభినందనీయమన్నారు. స్నేహ పూర్వక వాతావరణంలో ప్రతి ఒక్కరు పోటాపోటీగా తలపడి బహుతులు గెలుచుకున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్, జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న, స్థానిక ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, జడ్పీటీసీ బత్తిని స్వప్న, శ్రీనివాస్,



వైస్ ఎంపిపి రామసహాయం ఉమా ఉపేందర్‌రెడ్డి, క్లస్టర్ బాధ్యులు, ఏపీఎం మహిళా సమాఖ్య సంఘాలు అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# చెన్నారావుపేటలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం



**చెన్నారావుపేట, మార్చి 15, ప్రభాతవార్త**

మండల కేంద్రం చెన్నారావుపేటలో బుదవారం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదును ప్రారంభించారు. అదిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు సభ్యత్వ నమోదులో భాగంగా మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని నర్సంపేట నియోజకవర్గం క్రింద ఉన్నటువంటి చెన్నారావుపేట మండలంలో ఆ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అడుప నర్సింగరావు టీడీపీ సభ్యత్వాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం ద్వారానే ఎంతో అభివృద్ధి సాధ్యమైందన్నారు. నాడు ఎన్‌టి రామారావు, ఆపై చంద్రబాబునాయకుడు ముఖ్యమంత్రులు రాష్ట్రాన్ని పాలించి ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టాడన్నారు. ముఖ్యంగా హైదరాబాద్‌లో ఐటి రంగం ఏర్పడటం చంద్రబాబుకు సాధ్యమైందన్నారు. ఇందుకు గాను ప్రజలకు టిడిపిని భలోపేతం చేసేందుకు కలిసి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మల్లాడి వీరారెడ్డి, ప్రధాన కార్యదర్శి అల్లాడి వెంకటనారాయణ, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి.జానీమియా, కుక్కల సాంబయ్య, అడుప మహేష్, మండల సమ్మయ్య, ఐలయ్య, ఎదురబోయిన సాంబయ్య, తొగరు రాజాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయ్యేలా చేయాలి

**దుగ్గొండి, మార్చి 15, ప్రభాతవార్త**



ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయ్యేలా చేయాలని డిప్యూటి డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ ప్రకాష్ అన్నారు. మండలంలోని కేశవపురం దుగ్గొండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సిబ్బంది ఓపీ రిజిస్టర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో టీబీ, మలేరియా వ్యాదులను నమోదు కార్యక్రమం చేయాలన్నారు. గర్భినీ స్త్రీలు వివరాలు సేకరించి నమోదు చేయాలన్నారు. చిన్నపిల్లలకు పల్స్‌పోలియో గుర్చి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తిమ్మంపేట కంటి వెలుగు శిబిరాన్ని తనిఖీ చేశారు. రోజు ఎంత మందికి పరీక్షలు చేసి కళ్ల జోల్లు ఇస్తున్నారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. కంటి చూపు మందగించిన వెంటనే శిబిరానికి వెళ్లి పరీక్షలు చేసుకోవాలన్నారు. వేసవి కాలంలో వచ్చే సీజనల్ వ్యాదులపై గ్రామాల్లో సిబ్బందికి అవగాహన కల్పించాలన్నారు. సిబ్బంది సమయ పాలన పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో డా.కిరణ్‌రాజ్, పవన్‌కుమార్, డా.వనమాల, హెచ్ఈవో సాంబయ్య, స్టాఫ్‌నర్సు, సరిత, నరేష్, ఏఎన్ఎం ప్రేమలత, బుజ్జమ్మ, ప్రసన్న జ్యోతి, ప్రవీణ్, చాణిక్య, ఆశా కార్యకర్తలు, శారద, విజయ, రజితలు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు ఇబ్బందులు లేకుండా చూడాలి

-అందరూ విద్యార్థులు హాజరయ్యే విధంగా అవగాహన కల్పించాలి
-లోటుపాట్లు కనిపిస్తే చర్యలు తప్పవు
-సకాలంలో విద్యార్థులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి
-పరీక్షలంటే భయపడకుండా ఉపాధ్యాయులే చెప్పాలి
-జాయింట్ కలెక్టర్ వీ.వీ.గణేష్

**తాడ్వాయి, ప్రభాతవార్త :**

ఇటీవల ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు మొదటి రోజున ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో పరీక్షలు నిర్వహిస్తున్నారు. ములుగు జాయింట్ కలెక్టర్ వీ.వీ.గణేష్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించారు. మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. తరగతి గదుల్లోకి వెళ్ళి పరీక్ష రాస్తున్న విద్యార్థులను పలకరించారు. పరీక్ష పేపర్ ఏ విధంగా వచ్చింది .. పరీక్షలు బాగానే రాస్తున్నారా .. ఇండ్లలో మంచిగా చదువుకుని వచ్చారా అని అడిగి తెలుసుకుని ఉపాధ్యాయులతో పలు విషయాలు సూచించారు. సకాలంలో విద్యార్థులు పరీక్షకు వచ్చే చూడాలన్నారు. పరీక్షలంటే భయపడకుండా ఉపాధ్యాయులే చెప్పాలన్నారు. అందరు విద్యార్థులు హాజరయ్యే విధంగా పరీక్షకు గంటలకు ముందుగానే అవగాహన కల్పించాలని అన్నారు. పరీక్ష రాస్తున్న సమయంలో ఏమైనా లోటుపాట్లు కనిపిస్తే చర్యలు తప్పవన్నారు. ఆయన వెంట తహసిల్దార్ ములకనూరి శ్రీనివాస్, ఎంపీడీవో ప్రసాద్, అబ్జర్వర్ నగేష్, తదితరులు ఉన్నారు.

## నేరాలు-దారుణాలు

# వెంకటాపూర్ ఎస్సై తాజొద్దీన్ చొరవ

### వేరే అకౌంట్‌లో పడిన కూలీ డబ్బులు ఇప్పించిన ఎస్సై

### కృతజ్ఞతలు తెలిపిన కూలీ సమ్మక్క



**వెంకటాపూర్, మార్చి 15, ప్రభాతవార్త :**

వెంకటాపూర్ మండలం లింగాపూర్ ( గామానికి చెందిన ఈజీఎస్ కూలీ డబ్బులు 26 వేల రూపాయలు పొరపాటున హన్మకొండకు చెందిన వ్యక్తి అకౌంట్‌లోకి పోవడం జరిగింది. దీనితో ఆందోళన చెందిన కూలీ ఏపీఓ సునీత ద్వారా వెంకటాపూర్ ఎస్సై తాజొద్దీన్ కు ఫిర్యాదు చేయగా ఆయన స ్పందించి అట్టి డబ్బులను కూలీ సమ్మక్కకు ఇప్పించారు. వెంకటాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సై చేతుల మీదుగా రూ. 26 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సునీత, పంచాయతీ కార్యదర్శి అరుణ్, ఫీల్డ్ అసిస్టెంట్ జె. సురేష్ మరియు కంప్యూటర్ ఆపరేటర్ పి. నరేందర్‌లు పాల్గొన్నారు.

## గంగవ్వకు చీర పంపిన సీతక్క

**ములుగు, మార్చి 15, ప్రభాతవార్త :**



మై విలేజ్ షో తో సోషల్ మీడియాలో పాపులార్టీ తెచ్చుకున్న జానపద గాయని గంగవ్వకు కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే డా. సీతక్క చీరను గిఫ్ట్‌గా పంపించారు. హాత్ సే హాత్ జోడో యాత్ర సందర్భంగా ఆమె రేవంత్ రెడ్డిని, సీత్కలను కలిశారు. గంగవ్వ మాటలు, సహజత్వానికి ఆకర్షితురాలైన సీతక్క చీరను పంపించారు. సీతక్క గిఫ్ట్ పంపడం తనకు ఎంతో సంతోషంగా ఉందని గంగవ్వ తెలిపారు.

## ఘనంగా కాన్షిరాం జయంతి వేడుకలు

**ఏటూర్‌నాగారం,మార్చి 15,ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో కాన్షిరాం జయంతి వేడుకలను మాలమహానాడు ములుగు జిల్లా యూత్ అధ్యక్షులు కాళ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కన్నాయిగూడెం జెడ్పిటీసీ నామ్‌కరంచంద్ గాంధీ, పీఏసీఎస్ చైర్మన్ కూనూరు అశోక్ గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు, బోడ సత్యం, పెండ్యాల ప్రభాకర్‌లు పాల్గొని కాన్షిరాం విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో నారా ప్రశాంత్, బోడ సారయ్య,మాదిరి నరేష్, కందగట్ల శ్రీనివాస్,దాసరి కృష్ణ, గోస్కుల సమ్మయ్య, మర్రి రాజు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి నాయకులు

**నర్సంపేట, మార్చి 15, ప్రభాతవార్త**



మండలంలోని చిన్న గురిజాల గ్రామానికి చెందిన బిజెపి నాయకులు పట్ట సాంబయ్య అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలుసుకొని వారి ప్రార్ధివ దేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. వారి కుటుంబ సభ్యులను నర్సంపేట నియోజకవర్గ బిజెపి నాయకులు డా.గోగుల రాణాప్రతాప్‌రెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.




# గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించాలి

**-అదనపు కలెక్టర్‌కు**

**బిఆర్ఎస్ నాయకుల వినతి**

*మల్హర్‌రావు, మార్చి 15, ప్రభాతవార్త*

బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు ఆదేశాల మేరకు బిఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు జక్కు రాకేష్ ఆధ్వర్యంలో మండలంలోని పెద్దతూండ్ల, వల్లెంకుంట, అడ్వాలపల్లి గ్రామాల అభివృద్ధికి అంతర్గత మెటల్ రోడ్లకు నిధులు కేటాయించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ దివాకర టియస్‌కు బిఆర్ఎస్ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా యూత్ నాయకులు అజ్మీర బాలాజీ నాయక్, పెద్దతూండ్ల సర్పంచ్ విజయ-నాగేశ్వర రావు, వల్లెంకుంట ఉపసర్పంచ్ వేముల శ్రీశైలం, నాయకులు చీమల వంశీ తదితరులు పాల్గొన్నారు.



## గోపాలపూర్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపిపి

*కాటారం, మార్చి 15, ప్రభాతవార్త*



మండలంలోని రేగులగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని గోపాలపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను, అంగన్‌వాడీ సెంటర్‌ను బుధవారం కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో మౌళిక వసతుల కల్పన గూర్చి, సమస్యల గూర్చి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ సెంటర్ మరమ్మతులకు రూ.2లక్షల నిధులు కేటాయిస్తామని ఎంపిపి హామీ ఇచ్చారు. ప్రాథమిక పాఠశాలలో గత ఆరు నెలలుగా మధ్యాహ్న భోజనం అందివ్వడం లేదని విద్యార్థులు తెలుపగా, జిల్లా అధికారులతో మాట్లాడి తగు చర్యలు చేపట్టాలని కోరారు. విద్యార్థులు సమాజంలో క్రమశిక్షణ పట్టుదలతో ఉన్నత లక్ష్యాలను చేరాలని అవగాహన కల్పించారు. హెచ్‌ఎం తిరుపతి, అంగన్‌వాడీ టీచర్ శ్రీలత, పంచాయతీ రాజ్ ఏఈ అశోక్ తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక చేయూత

*కాటారం, మార్చి 15, ప్రభాతవార్త*



మండలంలోని దామెరకుంట గ్రామానికి చెందిన రాసకొండ రాజయ్య కూతురు గౌతమి ఇటీవలే అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను బుధవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ప్యాక్స్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వారివెంట ఆకుల చంద్రశేఖర్, అరిగెల వెంకటరాజం, చిన్నగట్టు, అయిత వీరారెడ్డి, ఓదెలు తదితరులు ఉన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

*కాటారం, మార్చి 15, ప్రభాతవార్త*

కాటారం మండలకేంద్రంలోని గంటగూడెంలో బుధవారం జరిగిన వివాహ వేడుకలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు, ఎంపిటీసీ తోట జనార్ధన్, బిఆర్ఎస్ కాటారం సబ్ డివిజన్ యూత్ అధ్యక్షుడు, కాటారం ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు నరివెద్ది శ్రీనివాస్, వార్డు సభ్యులు గంట శ్రావణ్ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదింపజేశారు. ఈసందర్భంగా నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



## కాన్షిరాం స్ఫూర్తితో బహుజన రాజ్యం సాధించాలి

**-బిఎస్‌పి నియోజకవర్గ అధ్యక్షుడు రామిళ్ల రాకేష్**

*కాటారం, మార్చి 15, ప్రభాతవార్త*



కాన్షిరాం స్ఫూర్తితో బహుజన రాజ్యం సాధించుకోవాలని బిఎస్‌పి మంథని నియోజకవర్గ అధ్యక్షుడు రామిళ్ల రాకేష్ అన్నారు. బుధవారం కాటారం మండలకేంద్రంలో కాన్షిరాం జయంతి వేడుకలను రామిళ్ల రాకేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నియోజకవర్గ ఇంచార్జ్ కందుగుల రాజన్న బిఎస్‌పి పార్టీ జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో బిఎస్‌పి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బొడ్డు రాజ్ కుమార్, కాటారం మండల అధ్యక్షుడు బొడ్డు రాజబాబు, పలిమెల మండల అధ్యక్షుడు ఎండి అహ్మద్ ఖాన్, మహాముత్తారం మండల అధ్యక్షుడు రామగిరి రాజు, కాటారం సెక్టార్ అధ్యక్షుడు బీరెల్లి మహేష్, సీనీయర్ నాయకులు మెట్టు పురుషోత్తం, పప్పుల పోచయ్య, మాడెం రవి తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీల్లో రెండు పూటలా నీరు పట్టాలి

**-యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్**

*కాటారం, మార్చి 15, ప్రభాతవార్త*

నర్సరీలల్లో ప్రతి రోజుల ఉదయం 7గంటలకు, సాయంత్రం 5గంటల తర్వాత రెండు పూటల మొక్కలకు నీరు పట్టాలని కాటారం యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ సూచించారు. బుధవారం మడలంలోని ఆదివారంపేట, ఒడిపిలవంచ గ్రామాలలో నర్సరీలను సందర్శించారు. నర్సరీలలో మొలకెత్తని బ్యాగ్‌లలో లోకల్ సీడ్ కానీ, పూల మొక్కల కొమ్మలను మందార, గులాబి, మల్లె, గన్నేరు మొదలగు మొక్కలను కటింగ్ చేసి నాటాలని అదేవిధంగా లోకల్ సీడ్ పెట్టాలన్నారు. నర్సరీలలో గడ్డి తొలగించాలన్నారు. యంపిడిఓతో పాటు ఏపిఓ ఎన్.వెంకన్న, పంచాయతీ కార్యదర్శులు సతీష్, అపర్ణ, వాచర్లు పాల్గొన్నారు.



## అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

*కాటారం, మార్చి 15, ప్రభాతవార్త*



కాటారం మండలంలోని ఆదివారంపేట, పరికిపల్లి, వీరాపూర్ గ్రామాలలో గల అంగన్‌వాడీ కేంద్రాలను బుధవారం కాటారం యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేయడం జరుగుతుందని వారు తెలిపారు. రికార్డులను సక్రమంగా నిర్వహించుకోవాలని, మెనూ ప్రకారం భోజనం, కోడిగుడ్లు, పాలు, బాలామృతం, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. సిలబస్ ప్రకారం పిల్లలకు పాఠాలు బోధించడంతో పాటు ఆటపాటలతో అడించవలెనని తెలిపారు. ఈకార్యక్రమంలో యంపిడిఓతో పాటు అంగన్‌వాడీ టీచర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రచార కన్వీనర్‌గా కారెంగల తిరుపతి గౌడ్

*కాటారం, మార్చి 15, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని ధన్వాడ గ్రామానికి చెందిన సీనీయర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ కారెంగల తిరుపతి గౌడ్‌ను తెలంగాణప్రదేశ్ ప్రచార కమిటీ మంథని డివిజన్ ప్రచార కన్వీనర్‌గా నియమించినట్లు తెలిపారు. టిపిసిసి ప్రచార కమిటీ కన్వీనర్ మధుయాష్కికి, ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపుతున్నట్లు తిరుపతి గౌడ్ ప్రకటించారు.

## పిల్లల భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మితం అవుతుంది

*కాళేశ్వరం(కాటారం), మార్చి 15, ప్రభాతవార్త*



మహాదేవ పూర్ మండలం లోని కాళేశ్వరంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యా యులుగా వ్యవహరించి పాఠ్యంశాలను బోధించి ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయ వృత్తీలో గల బాధక సాధకాలను తెలుపుతూ వారియొక్క అనుభవాలను పంచుకున్నారు. కార్యక్రమంలో ఎల్.లిక్మత్ ప్రధానోపాధ్యాయుడుగా వ్యవహరించారు. దీంతో పాఠశాల ఆవరణ అంతా పండగ వాతావరణం నెలకొంది. కాగా ఉత్తమ విద్యా భోధన కనబరిచిన విద్యార్థులను అభినందించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఆర్.రామ్మూర్తి పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ..పిల్లల భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మితం అవుతుందని నేటి విద్యార్థులే రేపటి భవిష్యత్తుకు పునాదులు అని తెలియజేశారు.

# ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు బుధవరం నాడు ప్రభుత్వ జూనియర్ కాలేజ్,అవినాష్ జూనియర్ కాలేజీలలో కొనసాగుతున్న పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆయా గదులలో తిరుగుతూ,పరీక్ష నిర్వహణ తీరును నిశితంగా గమనించారు.విద్యార్థుల హాజరు గురించి కలెక్టర్ ఆరా తీశారు.సీసీ కెమెరాల నిఘాల పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని చీఫ్ సూపరింటెండెంట్‌లకు కలెక్టర్ సూచించారు.క్షుణ్ణంగా తనిఖీలు చేసిన మీదట విద్యార్థులను లోనికి అనుమతించాలని అన్నారు.ప్రతి కేంద్రం వద్ద మహిళా పోలీసు సిబ్బంది విధుల్లో ఉండేలా చూసుకోవాలన్నారు.ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా,తు.చ తప్పకుండా నిబంధనలు అమలయ్యేలా పర్యవేక్షణ జరపాలన్నారు.అన్ని సదుపాయాలను అందుబాటులో ఉండడాన్ని గమనించిన కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.



# హన్మకొండ వార్త

## జిల్లాలో హరితహారం పనులు పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ



జిల్లాలో హరితహారం పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 8వ హరితహారం, నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలు, తదితర అంశాలపై మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఏపీవోలు అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 8వ విడత హరితహారం కార్యక్రమానికి మొక్కలను సిద్ధం చేయాలని,మొక్కల మధ్య పెరిగిన కలుపును కూలీలలో తీసివేయించి మొక్కలు ఆరోగ్యంగా పెరిగేలా చూడాలని,చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటాలని సిబ్బందికి సూచించారు.ఉపాధి హామీ పనులను పారదర్శకంగా నిర్వహించాలని ఉపాధి కూలీల హాజరు పట్టిక, కూలీలు చేసిన పనుల మెదరమెంట్స్ రికార్డులను సక్రమంగా నిర్వహించాలన్నారు.అభివృద్ధి కార్యక్రమాలపై అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.వచ్చే వర్షాకాలంనకు కావలసిన నర్సరీలను ఏరాకపటు చేసుకొని ముందస్తుగా మొక్కలు నాటి పెద్ద మొక్కలను సిద్ధం చేసుకోవాలని అన్నారు.ప్రజలకు ఉపయోగపడే జామ, దానిమ్మ, ఉసిరి, సీతాఫలం, నేరేడు, పారిజాతం, కరివేపాకు తదితర మొక్కలను నాటి సంరక్షించాలన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, పిడి డిఆర్‌డిఏ శ్రీనివాస్, జెడ్పిటీసీఈవో వెంకటేశ్వర్లు, డిపివో జగదీశ్వర్, అన్ని మండలాల ఎంపిడిఓలు, ఏపిఓలు తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎంపిపి, జడ్పిటిసి

రాయపర్తి, మార్చి 15, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముద్రబోయిన మారయ్య కూతురు కావ్య- రాజు వివాహ వేడుకల్లో బుధవారం ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్ పాల్గొని నూతన వదూవరులను ఆశీర్వదించారు. మండల రైతు బంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, సర్పంచ్ గారే నర్సయ్య, ఎంపిటిసి ఐత రామ్‌చందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుందూరు యాదగిరిరెడ్డి, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పర్వతాల శివాలయాన్ని సందర్శించిన ఆర్యవైశ్య మిత్ర బృందం

పర్వతగిరి, మార్చి 15, ప్రభాతవార్త



పర్వతాల శివాలయాన్ని సందర్శించిన ఆర్యవైశ్య మిత్ర బృందం వరంగల్ జిల్లా పర్వతగిరిలోని రిజర్వాయర్ సమీపంలో ఉన్న పర్వతాల శివాలయాన్ని జిల్లా ఆర్యవైశ్య మిత్ర బృందం సభ్యులు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రిజర్వాయర్లలో బోటింగ్ చేసి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్, మిత్రబృంద సభ్యులు పూర్ణ, శ్రావణ్, నరేష్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు నిర్మాణ పనులను అడ్డుకున్న రైతులు

పర్వతగిరి, మార్చి 15, ప్రభాతవార్త

మండలంలోని చింత నెక్కొండ గ్రామం నుంచి చౌటపల్లి గ్రామానికి వెళ్లడానికి చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులను రైతులు బుధవారం అడ్డుకున్నారు. రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత లేదని కేవలం ఇంచు మందం మాత్రమే బీటీ వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డు పోసిన నాలుగు రోజులకే బీటీ మొత్తం పెచ్చులు ఊడిపోయేలా ఉందని పనులు ఏమి చేసి ఏం లాభమని ఆందోళన వ్యక్తం చేశారు. సంబందిత అధికారులు చర్యలు తీసుకొని నాణ్యతతో రోడ్డు పనులు చేసేలా పర్యవేక్షించాలని రైతులు కోరుతున్నారు. రైతులు సూరినేని సంపత్‌రావు, ఇరుకు పాపారావు, కొమురయ్య, పుల్యారావు, రాములు, యాదగిరి, సాంబయ్య, ఐలయ్య, రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల సంఘర్షణ సభ

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 15 ప్రభాతవార్త :



కాకతీయ యూనివర్సిటీలో ఈనెల 25న నిర్వహించే విద్యార్థి ఉద్యమకారుల సంఘర్షణ సభ పోస్టర్ ఆవిష్కరణ కేయూ మొదటి గేట్ ముందు బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కేయూ రిటైర్డు ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించాక విద్యార్థులు, ఉద్యమకారులు, సంఘర్షణకు గురవ్వడం బాధాకరం అని తెలంగాణలో ప్రభుత్వ యూనివర్సిటీలు పూర్తిగా నిర్వీర్యం కావడం భవిష్యత్ తరాలకు తీరని అన్యాయం అన్నారు. 2009 విద్యార్థి ఉద్యమకారులు కేయూ జాక్ గౌరవ సలాదారులు డా.వల్లా శ్రీనివాస్, ఉమాశంకర్, డా.చిర్ర రాజు, డా.జి.మల్లేశ్, కేయూ జాక్‌నేతలు ఇట్టబోయిన తిరుపతియాదవ్, ఇదంపాక విజయ్‌కన్నా, గుగులోతు రాజునాయక్, గిరిజనశక్తి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మేడ రంజిత్‌కుమార్, బి.నర్సింహారావు, వడ్డేపల్లి మధు, పాల్గొన్నారు.

## మహిళా కళాశాలలో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 15 ప్రభాతవార్త :




యూనివర్సిటీ మహిళా కళాశాల సుబేదారిలో ప్రపంచ వినియోగ దారుల హక్కుల దినోత్సవంపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.బి.ఎస్.ఎల్.సౌజన్య తెలిపారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ తెలంగాణ రాష్ట్ర వైస్‌ఛైర్మన్ డా.అనితరెడ్డి, రిసోర్స్ పర్సన్‌గా విచ్చేసిన వినియోగ దారుల హక్కులపై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ వినియోగదారులు హక్కులతోపాటు బాధ్యతగా వస్తు కొనుగోలు చేసినప్పుడు సంబంధిత రశీదు అడిగి తీసుకోవాలని మోసానికి గురైనట్లు భావిస్తే వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేయవచ్చుని అన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.కె.కవిత, కళాశాల అధ్యాపకులు బోధనేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కు పంపిణీ

రాయపర్తి, మార్చి 15, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు బుధవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఇటీవల వివాహాలు అయిన సన్నూరు గ్రామానికి చెందిన లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణలక్ష్మి పథకం నుండి మంజూరి అయిన 100116 రూపాయల గల చెక్కును లబ్ధిదారులు అయిన చిన్నపాక దేవేంద్రకు ఎంపిపి జినుగు అనిమిరెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రంగుకుమార్‌గౌడ్, మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుగులోతు జాజునాయక్, సూర్యతండా ఎంపిటిసి మునావత్ వెంకన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుందూరు యాదగిరి రెడ్డి, మండల పార్టీ నాయకులు పరుపాటి రవీందర్‌రెడ్డి, బాషబోయిన సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్లకొండలో పశువులకు నట్టల మందు పంపిణీ

పర్వతగిరి, మార్చి 15, ప్రభాతవార్త

మండలంలోని వడ్లకొండ గ్రామంలో పశుసంవర్ధ శాఖ డా.నరేష్ ఆధ్వర్యంలో బుధవారం ఉచితంగా పశువులకు నట్టల మందు పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు అమడగాని రాజుయాదవ్, ఉపసర్పంచ్ ఉప్పలయ్య, గోపాలమిత్ర సిబ్బంది, కుమారస్వామి, గొర్ల కాపరిదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## పంట నష్టపరిహారం అందించడంలో ప్రభుత్వం విఫలం

**నల్లబెల్లి, మార్చి 15, ప్రభాతవార్త**

గత సంవత్సరం జనవరి నెలలో అకాల వర్షాలతో దెబ్బతిన్న పత్తి, మిర్చి, మొక్కజొన్న పంటలకు నష్టపరిహారం అందించడంలో నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, టిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని శనిగరం జాతీయ రహదారిపై ప్రభుత్వం నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం అందించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ గత ఏడాది అకాల వర్షాలతో పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు పరిహారం ఇస్తామని చెప్పినా రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరం పూర్తి అయినా అన్నదాతలకు ఇవ్వకుండా మభ్యపెడుతూ కాలయాపన చేయడం



సిగ్గుచేటన్నారు. రైతులను మభ్యపెట్టడంలో దిగజారిన రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్‌గా నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మొదటి వరుసలో ఉంటాడని ఆయన ఎద్దేవా చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు సుడిగాలి పర్యటన చేసిన నాటి నుండి నేటి వరకు పరిహారం అందించక పోగా కాలయాపన చేయడం దివాలా కోరు రాజకీయానికి నిదర్శనం అన్నారు. ఉన్న రైతుల కోసం పోరాడి రైతును రాజును చేస్తామని గొప్పలు చెప్పుకుంటూ కూట్లో రాయి తీయని వాడు ఏట్లో రాయి తీస్తాడు అన్న చందంగా దేశ రైతుల కోసం మాట్లాడటం శోచనీయమన్నారు. ఇప్పటికైనా నష్టపోయిన రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా త్వరలోనే రైతులకు చెక్కులను నేరుగా రైతులకు అందివ్వాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీ అండగా ఉండి ఊర్లల్లో ఎమ్మెల్యేతో పాటు అధికార పార్టీ నాయకులను తిరగనివ్వమని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ఇస్తారి శేఖర్‌గౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుశోత్తమ సురేష్, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు ఏడాకుల సంపత్‌రెడ్డి, ఎస్టీసెల్ అధ్యక్షుడు భూక్య బావ్‌సింగ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కుసుంబ రఘుపతి, పార్టీ ఉపాధ్యక్షుడు పెంతల కొమురారెడ్డి, కార్యదర్శి గాదె సుదర్శన్, సుధాకర్, ఉపేందర్‌రెడ్డి, మునేందర్, రాజిరెడ్డి, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్యదర్శులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ధర్నా హాస్యాస్పదం

### -ప్రజా ఉద్యమంలో పాల్గొనక పత్తాలేని కాంగ్రెస్



**నల్లబెల్లి, మార్చి 15, ప్రభాతవార్త**

గత నాలుగు సంవత్సరాలుగా ప్రజా, రైతు ఉద్యమంలో పాల్గొని కాంగ్రెస్ నాయకులు పత్తాలేకుండా పోయి ఎన్నికలు దగ్గర పడటంతో కపట నాటకంతో రైతుల పక్షాన ఉంటూ ధర్నా నిర్వహించడం హాస్యాస్పదమని బిఆర్ఎస్ మండల కన్వీనర్ ఊడ్గుల ప్రవీణ్‌గౌడ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రవీణ్‌గౌడ్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల క్రితం ఎమ్మెల్యేగా పనిచేసినా దొంతి మాధవరెడ్డి నర్సంపేటకు చెందిన ఒక్క మంచి పని ఏంటో కాంగ్రెస్ నాయకులు ప్రజలకు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రైతుల కోసం, రైతు సంక్షేమం కోసం అహర్నిషలు కృషి చేస్తున్నా నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని విమర్శించడం కాంగ్రెస్ పార్టీ దివాలకోరు రాజకీయానికి నిదర్శనం అన్నారు. గత జనవరి నెలలో అకాల వర్షాలతో నర్సంపేట నియోజకవర్గంలోని కొన్ని ప్రాంతాలలో దెబ్బతిన్న పత్తి, మిర్చి, మొక్కజొన్న పంటలను సందర్శించేందుకు మంత్రులతో పాటు ఎమ్మెల్యే పెద్ది సుడిగాలి పర్యటన చేసి ప్రతిపక్షం అధికార పక్షంగా రైతులకు అండగా ఉన్నది నిజం కాదా అని ఆయన గుర్తు చేశాడు. గత అసెంబ్లీ సమావేశాల్లో నర్సంపేట నియోజకవర్గంలో జరిగినా పంట నష్టంపై లేవనెత్తిన ఎమ్మెల్యే పెద్దిపై అవాకులు, చెవాకులు మాట్లాడటం కాంగ్రెస్ నాయకుల అమాయకత్వానికి అద్దం పట్టినట్లుగా ఉందన్నారు. ఎమ్మెల్యే పెద్ది కృషితోనే జీవో నెంబర్ 44 ద్వారా నియోజకవర్గానికి సుమారు 67 కోట్ల పంట నష్టపరిహారం అందుబాటులోకి వచ్చిందని దీనికి సంబందించిన నష్టపోయిన రైతులకు నేరుగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పంటను పట్టి నష్టపరిహారం చెక్కులను అందజేసే ప్రక్రియ ప్రారంభమైందని వారం రోజుల్లో ఈ చెక్కులను అందజేయడం జరుగుతుందన్నారు. నేడో రేపో ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కుల పంపిణి జరుగుతుందన్నారు. రైతులపై ప్రేమతోనే ఎమ్మెల్యే పెద్ద పైలెట్ ప్రాజెక్టు ద్వారా సబ్సిడీ మోటర్ల పంపిణి గోదావరి జలాలను నర్సంపేటకు తెచ్చిన ఘనత ఎమ్మెల్యేకే దక్కుతుందన్నారు. ఇప్పటికైనా ఇలాంటి దివాళ కోరు ధర్నాలు, రాస్తారోకోలు చేసే కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజకీయాలను పక్కన పెట్టి నిజానిజాలు గుర్తెరిగి మెలగాలని ఆయన హితువు పలికారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు, క్లస్టర్ ఇన్‌చార్జిలు హింగ్లె శివాజీ, మామిండ్ల మోహన్‌రెడ్డి, మాలోతు ప్రతాప్‌సింగ్, గోనెల నరహరి, గ్రామ పార్టీ అధ్యక్షులు ఖ్యాతం శ్రీనివాస్, సర్పంచ్ లునావత్ వెంకన్న, సాంబయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జన చైతన్య యాత్ర ప్రారంభ సభను జయప్రదం చేయండి

### -సిపిఎం జిల్లా కార్యదర్వి వర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు




**నర్సంపేట, మార్చి 15, ప్రభాతవార్త**

జన చైతన్య యాత్ర ప్రారంభ సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు అన్నారు. బహిరంగసభని జయప్రదం చేయాలని సిపిఎం నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జన చైతన్య యాత్ర పోస్టర్ల ఆవిష్కరించారు. బిజెపి మతోన్మాద కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా సంక్షేమ మత సామరస్యం ప్రజాస్వామ్యం సామాజిక న్యాయం కోసం తెలంగాణ రాష్ట్రంలో మార్చి 17 నుండి 29 వరకు జన యాత్ర సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రారంభ సభ వరంగల్‌లోని అజంజాహీ మిల్ గ్రౌండ్‌లో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోరబోయిన కుమారస్వామి, పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్, మండల నాయకులు, బుర్రి అంజనేయులు, కత్తిఫ్, పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు, శాఖ కార్యదర్శులు ఎండి ఫారిదా, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న సింగారపు బాబు, జగన్నాదక కార్తిక్, ఉదయగిరి నాగమణి, కలకోటి అనిల్, యాకలక్ష్మి, నర్సింహా రాములు తదితరులు పాల్గొన్నారు.

## చిలుముర్తి లింగయ్య బిజెపి నాయకులకు వెంటనే క్షమాపన చెప్పాలి



**నర్సంపేట, మార్చి 15, ప్రభాతవార్త**

నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య బిజెపి నాయకులకు వెంటనే క్షమాపన చెప్పాలని నర్సంపేట పట్టణ బిజెపి అద్యక్షులు బాల్నె జగన్ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకురాలు కవితని ఈడి ప్రశ్నిస్తే ధర్నా చేస్తూ బిజెపి నాయకుల మీద బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎంపి బండి సంజయ్ మీద బిజెపి నాయకుల భార్యల మీద అనుచితంగా వాఖ్యలు చేసి మాట్లాడినందుకు చిరుమర్తి లింగయ్యపై నర్సంపేట పోలీస్ స్టేషన్ భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు బాల్నె జనన్ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణ బిజెపి అధ్యక్షులు బాల్నె జగన్ కార్యకర్తలు కలిసి నర్సంపేట పోలీస్టేషన్‌లో ఎస్ఐ కే.లక్ష్మికి పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా లింగయ్యపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని బిజెపి పార్టీకి లింగయ్య క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కొంపెల్లి రాజు, యువమోర్చా అధ్యక్షులు గూడూరు సందీప్, ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్‌కుమార్, బొడిగె ఈశ్వర్‌గౌడ్, ఠాకూర్, విజయ్‌సింగ్, వల్లాజీ నరేందర్, కందగట్ల నాగరాజు, బిజెపి సీనియర్ నాయకులు పృధ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణి

**చెన్నారావుపేట, మార్చి 15, ప్రభాతవార్త**



మండల కేంద్రం చెన్నారావుపేటలో బాదిత కుటుంబానికి టిఆర్ఎస్ నాయకులు బుధవారం చెక్కు పంపిణి చేశారు. గ్రామానికి చెందిన పర్శ రమాదేవి అనారోగ్యానికి గురయ్యారు. ఈ మేరకు ఆర్థిక ఇబ్బందులతో ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు. ఇందుకు గాను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూపాయలు 50వేలు మంజూరి అయ్యాయి. అట్టి చెక్కును వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి, జడ్పికోఆప్షన్ సభ్యులు ఎండి.రఫి చేతుల మీదుగా వారి కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటుందన్నారు. ఇలాంటి పథకం పేద ప్రజలకు వరం లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కందకట్ల సాంబయ్య, కూతురు దామోదర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, భద్రయ్య, బిక్షపతి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సీవీరామన్ సైన్స్ క్లబ్ ఏర్పాటు

**చెన్నారావుపేట, మార్చి 15, ప్రభాతవార్త**



మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుదవారం సీవీరామన్ సైన్స్ క్లబ్‌ను ఏర్పాటు చేశారు. పాఠశాల స్థాయి నుండే విద్యార్థులకు శాస్త్ర సాంకేతిక అంశాలపై పట్టు సాధించాలంటూ అందరికి విజ్ఞానం అనే పేరుతో ఏర్పాటు చేసిన సైన్స్ క్లబ్‌కు పాఠశాల హెచ్ఎం కే.ఫ్లోరెన్స్ రూపాయలు పదివేల విలువ గల సైన్స్ సామాగ్రిని క్లబ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు ఎంతో ప్రతిభా వంతులు అన్నారు. వారిని మరింత ప్రయోజకులను చేయడమే లక్ష్యమన్నారు. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రానించాలన్నారు. తద్వారా భవిష్యత్‌లో మరెన్నో అద్భుతాలు సాధిస్తారన్నారు. అలాగే విద్యార్థులకు ఈ విభాగంలో పోటీ పరీక్షలతో పాటు, క్విజ్ పోటీలు, ఉపన్యాసం, చిత్రలేఖనం వంటివి నిర్వహించడం జరుగుతుందని భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయుడు పిన్నింటి బాలాజీ రావు పేర్కొన్నారు. కాగా క్లబ్ కన్వీనర్‌గా జీ. ఉమా రాణి, కో కన్వీనర్‌గా బాలాజీరావు, ఫీజికల్ సైన్స్ ఇంచార్జిగా సిహెచ్. మాధవి, బయాలోజికల్ సైన్స్ ఇన్‌చార్జిగా సుందర్, సభ్యులుగా భార్గవి, కీర్తి, ప్రసన్న, సిద్దార్థ ప్రభాస్, సాత్విక్, ఆకాష్ తదితరులు ఉన్నారు.

## బాదిత కుటుంబానికి బియ్యం పంపిణి



**చెన్నారావుపేట, మార్చి 15, ప్రభాతవార్త**

మండలంలోని పాపయ్యపేట గ్రామంలో బాదిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు బుదవారం బియ్యం పంపిణి చేశారు. గ్రామానికి చెందిన అన్నెబోయిన రాదమ్మ, స్వామి అనే తల్లికుమారుడు ఇటీవలే మృతి చెందిన విషయం తెలిసిందే ఈ మేరకు ఎఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు వారికి 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కంచ ప్రభాకర్, జిల్లా కార్యదర్శి మొగిళి వెంకటరెడ్డి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి. అమీరోద్దిన్, బీసీ సెల్ మండల కార్యదర్శి ఉప్పరి వీరస్వామి, బత్తిని యాకాంబ్రం, మహేందర్, ఫయాజ్, సంతోష్‌గౌడ్, సునిల్, దామోదర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఏటూర్‌నాగారం బస్ స్టేషన్‌ను ఆధునీకరించండి

### ఆర్టీసీ ఎండి సజ్జనార్‌ను కలిసిన ఎమ్మెల్యే సీతక్క



ఏటూర్‌నాగారం,మార్చి 15, ప్రభాతవార్త: ఏటూర్‌నాగారం బస్ స్టేషన్‌ను ఆధునీకరించాల కాంగ్రెస్ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క బుధవారం హైదరాబాదులోని ఆర్టీసీ ఎండి సజ్జనార్‌ను తన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ములుగు జిల్లా వెనుకబడిన ప్రాంతమని,ఈ ప్రాంతం విస్తరణలో పెద్దది కానీ అభివృద్ధిలో మాత్రం చిన్నది అని అన్నారు. ఇక్కడ పర్యాటక ప్రాంతాలైన బొగత,లక్ష్మీనర్సింహస్వామి దేవాలయం దేశంలోనే అతి పెద్ద జాతర మహోత్సవం జరిగేటువంటి శ్రీ సమ్మక్క, సారలమ్మల మేడారం ప్రాంతం, ఇటీవలే ఎన్‌స్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం తదితర అనేక పర్యాటక కేంద్రాలు ఉన్నప్పటికీ అభివృద్ధిలో మాత్రం వెనుబడి ఉందన్నారు. మారు మూల గ్రామాలకు వెళ్లాలంటే రాత్రి 7. గంటల సమయం దాటిందంటే హన్మకొండ నుంచి ములుగు ప్రాంతానికి ఒక్క బస్ కూడా నడవదని, ప్రయివేటు వాహనాలలో ప్రయాణం చేసి ప్రజలు ప్రాణాలుకూడా కోల్పోయినవారు చాలా మంది ఉన్నారన్నారు.ఇప్పటికీ కూడా గ్రామాలలోకి బస్సు పోకుండా,బస్సు కూడా చూడని ప్రజలు ఉన్నారని అన్నారు. ములుగు జిల్లాగా ఏర్పాటై నాలుగేళ్లు పూర్తి కావొస్తున్నా నూతన బస్టాండ్ లేదని ఇప్పుడు ఉన్న బస్టాండ్ పూర్తిగా శిథిలావస్థలో ఉందన్నారు. ఏటూర్‌నాగారంలో బస్ డిపో ఏర్పాటు చేయడం వల్ల ఆంధ్ర ప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, ఒరిస్సా ఇలా అనేక రాష్ట్రాలకు ప్రయాణాలు సులభతరమవుతాయని ఇందుకు ములుగు జిల్లా కేంద్రంలో అత్యంత అధునాతనమైన బస్ స్టాండ్ మరియు ప్రయాణికులకు వీలుగా ఏటూర్‌నాగారం మండల కేంద్రంలో డిపో ఏర్పాటు చేయాలని పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకుండాపోయిందన్నారు. ఇప్పటికైనా మీరు చొరవచూపి అధునాతన బస్ స్టేషన్‌లు మంజూరు చేయాలని ఎమ్మెల్యే సీతక్క కోరారు.

# జీతాలు రాక.. కుటుంబ పోషణ భారం

మంగపేట రూరల్ ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మిక సిబ్బందికి దాదాపు నాలుగు నెల జీతాలను అందించలేకపోవడం నిజంగా సిగ్గుచేటు. పంచాయతీ కార్మికుల జీతాలు ఇవ్వడంలో ప్రభుత్వం ఎందుకు ఆలస్యం చేస్తుంది? కనీసం గ్రామపంచాయతీకి సిబ్బందికి జీతాలు ఇచ్చే పరిస్థితుల్లో కూడా రాష్ట్ర ప్రభుత్వం లేదా అని గ్రామాలలోని పలువురు ప్రశ్నిస్తున్నారు. గ్రామపంచాయతీ సిబ్బందికి వచ్చేది తక్కువ జీతం, చాలి చాలని జీతంతో బ్రతుకు జీవుడో అంటూ జీవనం గడుపుతుంటే వారికి జీతాలు ఇవ్వలేకపోవడం నిజంగా బాధాకరమైన విషయం అని కొందరు మనవతామూర్తులు చర్చించుకుంటున్నారు. గ్రామపంచాయతీ సిబ్బందిగా పనిచేస్తున్న వారిలో ఎక్కువ శాతం మంది ఎస్సీ, ఎస్టీకి చెందిన వారే ఉన్నారు. అసలకే దీన పరిస్థితుల్లో గడ్డుకాలం వెళ్లదీస్తున్న జీపీ సిబ్బందికి నాలుగు నెలలుగా జీతాలు రాకపోవడంతో కుటుంబ పోషణ భారం మరింత భారంగా పెరిగింది. కరోనా వ్యాధి దేశం అంతట కోరలు చాచి విజృంభిస్తున్నటువంటి భయంకరమైన పరిస్థితుల్లో కూడా విధినిర్వహణలో భాగంగా గ్రామాలలోని పరిస్థితులను తెలుసుకుంటూ కరోనా వ్యాధి బారిన పడిన ఇంటి చుట్టు బ్లీచింగ్ చల్లుతూ వారి వల్ల ఇతరులకు కరోనా వ్యాధి సోకకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ, ఎప్పటికప్పుడు గ్రామాలలోని చెత్త చెదారం, మురుగు నీరు నిల్వ లేకుండా గ్రామస్తులు ఇతర కొత్త రకాల వ్యాధుల బారిన పడకుండా గ్రామాలను శుభ్రం చేస్తూ కరోనా వ్యాధి నిర్మూలించడంలో వారి వంతు కృషి చేసిన గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించకుండా ఉండడం నిజంగా బాధాకరమైన విషయమని గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని గ్రామాలలోని ప్రముఖులు రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ ప్రజల సమస్యల పట్ల అనునిత్యం అందుబాటులో ఉండి ప్రజల సమస్యలపై సానుకూలంగా స్పందించి వారి యొక్క సమస్యలను ఉన్నతధికారులకు తెలియజేసి సమస్యల పరిష్కారానికి తోడ్పడుతున్న గ్రామపంచాయతీ కార్మికులకు వెంటనే వారి యొక్క వేతనాలు చెల్లించడంతోపాటు జీతాలు పెంచడంపై కూడా దృష్టి సారించాలని గ్రామస్తులు కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామపంచాయతీ కార్మికుల జీవన మనుగడను దృష్టిలో పెట్టుకొని కార్మికుల వేతనాలను వెంటనే చెల్లించాలని పంచాయతీ సిబ్బందితో పాటు రాజకీయ ప్రముఖులు, గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

## కార్యదర్శి కుటుంబానికి అండగా ఉంటాం

### -జడ్పీచైర్మన్ కుసుమ జగదీష్



మంగపేట రూరల్, ప్రభాతవార్త : మంగపేట మండలం చింతకుంట గ్రామ నివాసం బండ్ల గురుమూర్తి బుచ్చంపేట కార్యదర్శి వనిచేస్తూ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం విధితమే. బండ్ల గురుమూర్తి కుటుంబసభ్యులను వారి స్వగ్రామమైన చింతగుంట గ్రామంలో జడ్పీచైర్మన్, బీఎస్ఆర్ ములుగు జిల్లా అధ్యక్షుడు కుసుమ జగదీష్ రూ.10వేల ఆర్థిక సహాయం చేసి ప్రభుత్వ పరంగా అన్ని వేళలా అండగా ఉంటామని కుటుంబసభ్యులను ధైర్యంగా ఉండాలని మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవిందానాయక్, జిల్లా నాయకులు వత్స వాయి శ్రీధర్‌వర్మ, మండల పార్టీ అధ్యక్షులు కుదుముల లక్ష్మీనారాయణ, మంగపేట మండల పార్టీ ఇంచార్జ్ తుమ్మ మల్లారెడ్డి, ఆత్మచైర్మన్ దుర్గం రమణయ్య, పీఏసీఎస్ చైర్మన్ తోట రమేష్, ములుగు మండల పార్టీ అధ్యక్షులు బాధం ప్రవీణ్, ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు విజయ్, ములుగు జిల్లా యూత్ అధ్యక్షులు కొగిల మహేష్, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, మండల నాయకులు చిట్టిమల్ల సమ్మయ్య, నాగేంద్రకుమార్, తిరుపతి, యూత్ మండల అధ్యక్షులు గుమ్మల వీరాస్వామి, యూత్ నాయకులు విష్ణు, ప్రసాద్, పుల్లారావు, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

## పార్థీవ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే సీతక్క



ములుగు, మార్చి 15, ప్రభాతవార్త : ఏటూరునాగారం ప్రాంతానికి చెందిన సిబిఐ మాజీ డైరెక్టర్ విజయ రామారావు హైదరాబాద్ లో మృతి చెందగా ములుగు ఎమ్మెల్యే డా. సీతక్క బుధవారం ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విజయ రామారావు అకాల మృతి ములుగు జిల్లా ప్రాంత ప్రజలకు తీరని లోటని ఆమె పేర్కొన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## మల్లమ్మ కుటుంబాన్ని పరామర్శించిన రాజు



ములుగు, మార్చి 15, ప్రభాతవార్త : ములుగు మండలంలోని అబ్బాపూర్ గ్రామంలో గువ్వ మల్లమ్మ గత వారం రోజుల క్రితం మృతి చెందింది. విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర పాలసీ అండ్ రీసెర్చ్ ఇంచార్జీ భూక్య రాజు నాయక్ బుధవారం పరామర్శించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధైర్యంగా ఉండాలని, ఎలాంటి సమయంలోనైనా బిజెపి పార్టీ అండగా ఉంటుందని ఆయన తెలిపారు.




## ప్రజల సంక్షేమానికి ములుగు ఎస్పీ శ్రీకారం

### ఎస్పీ కార్యాలయంలో పోస్ట్ యువర్ కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు






ములుగు, మార్చి 15, ప్రభాతవార్త : ములుగు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం విధుల్లో చేరిన కొద్ది రోజుల్లోనే ప్రజా సంక్షేమానికి శ్రీకారం చుట్టారు. ప్రజలకు మరియు పోలీసులకు మరింత చేరువ కావడం కోసం ఫిర్యాదు బాక్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ములుగు జిల్లాలోని ప్రతి పౌరుని చట్టబద్ధమైన హక్కును కాపాడడం కోసం, పోలీస్ చట్టం పరిధిలోని హక్కులకు విఘాతం కలిగినప్పుడు వాటిని కాపాడడం కోసం, ప్రజలు, పోలీసు సిబ్బంది సమస్యలను తెలుసుకొని పరిష్కరించడం కోసమే ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ములుగు జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు ప్రతిరోజు ఎస్పీ కార్యాలయంలో ప్రజల యొక్క ఫిర్యాదులను ప్రత్యక్షంగా పరిశీలిస్తూ ప్రజలకు భరోసా ఇస్తున్నారు. ఒక విధంగా ఎస్పీ కార్యాలయం ప్రజా దర్బార్‌గా మారిందని చెప్పవచ్చు. ఎస్పీని ప్రజలు తమ సమస్యలపై నేరుగా కలిసి ఆయనకు తమ సమస్యను వివరిస్తున్నారు. ఎస్పీ ఆఫీస్‌లో లేని సమయంలో కూడా ప్రజలు, పోలీస్ సిబ్బంది నేరుగా కంప్లైంట్ బాక్స్‌లో ఫిర్యాదు పత్రాలను వేయవచ్చు. పోలీస్ అధికారులు ఎవరైనా లంచం అడిగిన, ఇతర వేధింపులకు పాల్పడిన కార్యాలయంలో ఎస్పీని నేరుగా సంప్రదించవచ్చునని అలాంటి సిబ్బంది, అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటారు. ప్రజలు ఇచ్చే ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో గాని, జిల్లా ఎస్పీ క్యాంప్ ఆఫీస్‌లో గాని ఏర్పాటు చేసిన బాక్స్‌లో వేయవచ్చు.

## ఘనంగా కాన్షిరాం జయంతి



ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త: ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని కాన్షిరాం జయంతి మాల మహానాడు ములుగు జిల్లా యూత్ అధ్యక్షులు కాళ్ళ రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా కన్నాయిగూడెం జడ్పీటీసీ నామకరం చందు గాంధీ, పీఏసీఎస్ చైర్మన్ కూనూర్ అశోక్ గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు, బోడసత్యం, పెండ్యాల ప్రభాకర్‌లు పాల్గొని పూలమాలలు వేసి, జయంతి ఉత్సవాలు జరిపారు. ఈ కార్యక్రమంలో నారా ప్రశాంత్, బోడ సారయ్య, మాదిరి నరేష్, కందగట్ల శ్రీనివాస్, దాసరి కృష్ణ, గోస్కుల సమ్మయ్య, మద్రి రాజు తదితరులు పాల్గొన్నారు.

## వనవాసి కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



మంగపేట రూరల్ ప్రభాతవార్త: ములుగు జిల్లా మంగపేట మండలం గ్రామం వాగోడ్డుగూడెంలో బుధవారం రోజున వనవాసీ కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా 65 మందికి పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ మువ్వ కృష్ణారావు, మండల కో ఆర్డినేటర్ చౌలం సాయిబాబు, ఏకోపాధ్యాయ ఆచార్య సోడి వసంత కుమారి, చికిత్సా ప్రముఖులు గట్టుపల్లి రాంబాబు, అంబులెన్స్ డ్రైవర్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో కానరాని అభివృద్ధి

**సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు కరువు...**
**వృద్ధి చెందుతున్న దోమలు....**
**మూలన పడ్డ ఫాగింగ్ మిషన్‌లు**
**మల్టీపర్పస్ వర్కర్లను సొంత పనులకు వాడుతున్న పాలకులు...**
**పల్లె ప్రగతి పనుల జాడే లేదు..**

**నడికూడ,ప్రభాతవార్త:**
కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్‌భారత్ పథకం కింద గ్రామాలలో శానిటేషన్, మురుగు కాలువలు, గ్రామాలలోని ఉన్నటువంటి అంతర్గత రహదారులపై చెత్తా చెదారం వేయకుండా పరిశుభ్రంగా ఉంచి ఆ ప్రాంతాల్లో ఆహ్లాదకర వాతావరణం కల్పించి ప్రజలు సీజనల్ వ్యాదులు,ఇతర రోగాల భారిన పడకుండా ప్రతి మనిషికి కొంత అని కెటాయించి నేరుగా గ్రామాలకు నిదులను మంజూరు చేస్తాయి.గ్రామ పాలకులు,అధికారులు సిబ్బందితో ప్రతీ రోజు శానిటేషన్ పనులు చేయించాలనే నిబందనలు ఉండగా గ్రామ స్థాయిలో ఉండే అధికారులు, మండల స్థాయిలో పర్యవేక్షించవలసిన అధికారులు పట్టించుకోక పోవడంతో నామమాత్రంగా శానిటేషన్ పనులు చేస్తున్నట్టు ఆరోపణలు వినవస్తున్నాయి.టీఆర్ఎస్ ప్రభుత్వం రెండవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల్లో పని చేసే సిబ్బందిని మల్టీపర్పస్ వర్కర్లుగా నియమించి వారికి జీతాలు పెంచడం జరిగింది.అయితే నడికూడ మండలంతో పాటు పరకాల ప్రాంతంలోని పలు గ్రామాల్లో కొందరు పరపతి ఉన్న కారాబార్లు,సిబ్బంది శానిటేషన్ పనులు చేయకుండా సర ్పంచ్‌లు చెపి ్పన పనులు చేయడం జరుగుతుందని పలు ఆరోపణలు వినవస్తున్నారు.దీంతో గ్రామాల్లో అభివృద్ధి కనపడడం లేదని ప్రజలు వాపోతున్నారు. గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని గ్రామాల అభివృద్దే ద్యేయంగా గ్రామాల్లో పని చేయడం జరుగుతుందని నాయకుల ప్రచారాలు చేస్తున్నా గ్రామాల్లో వాస్తవ పరిస్థితులు మాత్రం అందుకు బిన్నంగా కనపడుతున్నాయని పలు విమర్శలు వినబడుతున్నాయి.





నడికూడ మండలంలోని పలు గ్రామాల్లో ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నట్టుగా రోడ్డు వెంబడి,మురుగు కాలువల్లో చెత్తా చెదారం నిండి ఆద్వానంగా ఉన్నాయి.ప్రభుత్వాలు పల్లె ప్రగతి పేరుతో కార్యక్రమాలు చేపడుతున్నా గ్రామాల్లో పారిశుద్య నిర్వహణ,శానిటేషన్ పనులు,డ్రైనేజీల నిర్వహణ లాంటి పనులు జరగడం లేదని పలు గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పనులు పరిశీలించవల్సి న కార్యదరు ్శలు పట్టించుకోకపోవడంతో పలు గ్రామాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే ఉంటున్నాయని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి.గామాల్లో గ్రామ నిదులతో ప్రస్తుతం జరుగుతున్న పలు నిర్మాణ పనులకు పాలకులు ఈ మల్టీపర్పస్ వర్కర్లతోనే పనులు చేయించడం జరుగుతుందని గ్రామ పంచాయతీ నిదుల నుండి మల్టీపర్పస్ వర్కర్లకు జీతాలు ఇస్తూ గ్రామంలో పారిశుద్య పనులు చేయకుండా పాలకులు చెప్పిన పనులు చేయడం పలు విమర్శలకు తావిస్తుంది. ఇదిలా ఉండగా గ్రామాల్లో డ్రైనేజీలు అస్తవ్యస్తంగా ఉండి మురుగు కాలువల్లో నీరు నిలిచి గ్రామాల్లో దోమల బెడద కూడా ఎక ్కవగానే ఉంది.గ్రామాల్లో దోమల నివారణకు కొనుగోలు చేసిన ఫాగింగ్ మిషన్‌లు వాడిన దాఖలాలు మాత్రం కనపడడం లేదు.గ్రామపంచాయతీ కార్యాలయాల్లో మూలకు పరిమితమౌతున్నాయి డ్రైనేజీల్లో నీరు నిలిచి దోమలకు నిలయాలుగా మారుతున్నాయి.దీంతో దోమలు వృద్ది చెంది ప్రజలు అనారోగ్య పాలవుతున్నారు. గ్రామాల్లో చెత్త సేకరణకు ప్రతీ గ్రామంలో గ్రామ జనాభా ప్రకారం గ్రామ పంచాయతీ నిదుల నుండి ఒక ట్రాక్టర్,లేక త్రీవీలర్ వాహనాన్ని కొనుగోలు చేయడం జరిగింది.గ్రామంలో వేరువేరుగా సేకరించిన తడి,పొడి చెత్తను ట్రాక్టర్ ద్వారా గ్రామాల్లో నిర్మించిన డంపింగ్ యార్డుకు తరలించి తడి పొడి చెత్తను వేరు చేయడం ద్వారా వర్మీ కంపోస్టు ఎరువును తయారు చేయవచ్చు.ఈ కంపోస్టు ఎరువు రైతులకు వ్యవసాయానికి వినియోగించుకోవచ్చు. అంతే కాకుండా ఇవి గ్రామ పంచాయతీలకు ఆదాయాలుగా కూడా ఉపయోగపడుతాయి.కాని ఏ గ్రామంలో కూడా తడి పొడి చెత్త వేరువేరుగా సేకరించి కంపోస్టు ఎరువు తయారు చేసింది లేదు.పలు గ్రామాల్లో చెత్త సేకరణ కూడా చేయడం లేదని ఆరోపణలు వినబడుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పరిశీలించి గ్రామాల అభివృద్ధికి చర ్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



# ప్రశాంతంగా ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సర పరీక్షలు

### 93.53 శాతం విద్యార్థులు హాజరు

### జిల్లా ఇంటర్మీడియేట్ అధికారి వెంకటేశ్వర్లు

**ములుగు, మార్చి 15, ప్రభాతవార్త :**



ఇంటరీ ్మడియేట్ మొదటి సంవత్సరం మొదటి రోజు పరీక్షలు బుధవారం ప్రశాంతంగా జరిగాయి. పేపర్ 1 పరీక్ష 1938 మంది విదా ్యర్థులు హాజరుకాగా (195) మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి పి. వెంకటేశ్వర్లు తెలిపారు. జిల్లాలో 10 ఇంటర్ పరీక్షా కేంద్రాల్లో జనరల్, వొకేషనల్ కలిపి 2133 మంది, ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షా రాయాల్సి ఉండగా 1938 మంది హాజరయ్యారని, జిల్లాలో మాల్ ప్రాక్టి ్స్ కేసులు నమోదు కాలేదని తెలిపారు. అలాగే వొకేషనల్ 1938 మందికి గాను 1816 మంది హాజరు కాగా 122 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని ఆయన పేర్కొన్నారు.

# మెసేజ్‌లు వస్తున్నాయి.. తస్మాత్ జాగ్రత్త

### -జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్

**మహబూబాబాద్,మార్చి15,ప్రభాతవార్త:**



కౌన్‌బనేగా కరోడ్‌పతి లక్కిడ్రా పేరుతో వాట్సప్‌మెసెజ్‌లు వస్తున్నాయని జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్ కోరారు. బుధవారం ఎస్పీ మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో సైబర్ నేరాలలో భాగంగా కౌన్ బనేగా కరోడ్‌పతి లాటరీ పేరుతో వాట్సప్ వేదికగా సైబర్ నేరగాళ్ల ఆర్థిక మోసాలకు పాల్పడుతున్నారన్నారు. వాట్సప్‌లో తెలియని వ్యక్తుల నుండి వెసెజ్‌లు వస్తున్నాయని అవి సైబర్ నేరగాళ్ల నుండి వస్తున్నాయని తెలుసుకునే లోపే సైబర్‌మోసం జరిగిపోతుందన్నారు. మీరు దుబాయి, ముంబైలో నిర్వహించిన లక్కిడ్రాలో మీయొక్క మోబైల్ నెంబర్ మొదటి బహుమతిగా రూ.2500000గెల్చుకున్నారని అవి మీ అకౌంట్‌కు పంపిస్తామని అకౌంట్ వివరాలు, ఫోన్‌కు ఒటిపి వస్తుంది అది చెప్పగానే మీ అకౌంట్‌లో డబ్బులు జమఅవుతాయని నమ్మబలుకుతారని అలాంటి వారికి ఎటువంటి ఓటిపిలు చెప్పవద్దన్నారు. ఒకవేళ ఇటువంటి మోసాలబారిన ఎవరైనా పడితె వెంటనే ఎన్‌సిఆర్‌పి పోర్టల్, హెల్ప్‌లైన్ నెంబర్ 1930కు డయల్‌చేసి పిర్యాదు చేసినట్లైతే వారిని వేదించే సైబర్ నేరగాళ్లపై చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్ తెలిపారు.

# రాష్ట్రపతిభవన్‌కు జిల్లా విద్యార్థులు

**మహబూబాబాద్,మార్చి15,ప్రభాతవార్త:**



ఇన్‌స్పైర్‌మనక్ 9వ జాతీయ అవార్డులలో స్థానం పొందిన జిల్లాకు చెందిన నక్క భవాని, ఎడ్ల నాని ఏప్రిల్ 10 నుండి 13వరకు రాష్ట్రపతిభవన్ ఢిల్లీలో నిర్వహించే ఫెస్టివల్ ఆప్ ఇన్నోవేషన్ అండ్ ఎంటర్ ప్రేన్యూర్షిప్-2023 కార్యక్రమంలో పాల్గొననున్నారు. జాతీయస్థాయిలో ఎంపికచేయబడిన 60ఎగ్జిబిట్స్‌లలో మహబూబాబాద్ జిల్లా విద్యార్థులు స్థానం సంపాదించారు. తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపిక కాబడిన 8ప్రదర్శనలలో జిల్లాకు చెందిన ఇద్దరు ఎంపిక కావడం విశేషం అని విద్యార్థులను, గైడ్‌టీచర్లను వారి తల్లిదండ్రులకు జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.




# డ్రైనేజీ వ్యర్థాల తొలగింపునకు సత్వర చర్యలు



**ట్రేడ్ లైసెన్సు,పన్నుల వసూళ్లలో వేగం పెంచండి**

**నగర మేయర్ గుండు సుధారాణి**

**సానిటరీ ఇన్స్పెక్టర్లతో సమావేశం**

**ప్రభాతవార్త- పోచమ్మ మైదాన్**
నగరంలోని డ్రైనేజీలో వ్యర్థాల తొలగింపునకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి సానిటరీ ఇన్స్పెక్టర్‌లను ఆదేశించారు.బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో మేయర్ ఛాంబర్‌లో సానిటరీ ఇన్స్పెక్టర్లతో శానిటేషన్ సంబంధ అంశాలపై మేయర్ సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగిన సూచనలు చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వర్షాకాలం సమీపించే లోపు నగరంలోని 66 డివిజన్ల వ్యాప్తంగా డ్రైనేజీలో ఉన్న సిల్ట్ తొలగింపు ప్రక్రియ వేగవంతంగా పూర్తి కావాలని,అంతర్గత డ్రైన్స్‌లలో పేరుకు పోయిన సిల్ట్ వ్యర్థాలను తొలంగించడానికి గ్యాంగ్ వర్క్‌లను ఏర్పాటు చేసి తొలగింపు చేపట్టాలని,రాబోవు వర్షాకాలంలో ముంపునకు గురికాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని,ట్రేడ్ లైసెన్స్‌సంబంధ వసూళ్లు,వసూలు లక్ష్యాలను నిర్థిష్ట కాలంలో పూర్తి కావాలని ఇందుకోసం ప్రత్యేక కార్యచరణను సిద్ధం చేసుకుని ముందుకెళ్లాలని,ఇందుకు సమాంతరంగా ప్రతి గడప నుండి తడి,పొడి చెత్తను వేరు వేరుగా సేకరించాలని పై విషయాల గురించి ప్రజలకు అధికారులు సిబ్బంది సమన్వయంతో పూర్తి అవగాహన కల్పించి నగర ప్రజలకు ఇబ్బందులు కలగకుండా లక్ష్యాన్ని సాధించాలని మేయర్ సూచించారు.ఈ సమావేశంలో సీఎం హెచ్ ఓ డా.రాజేష్, సానిటరీ సూపర్వైజర్‌లు సాంబయ్య, భాస్కర్, సానిటరీ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# 12వ డివిజన్‌లోని అభివృద్ధి పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే

### నాణ్యతతో పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

**ప్రభాతవార్త- పోచమ్మ మైదాన్**
గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం 12వ డివిజన్ దేశాయిపేటలోని నిర్మిస్తున్న మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను డిఈ,ఎస్ఈ,ఇతర అధికారులతో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమీక్షా సమావేశం నిర్వహించి వారితో కలిసి భవన నిర్మాణ పనులతో పాటు డివిజన్లోని పెరుక కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు. అనంతరం కాంట్రాక్టర్లు, అధికారులకు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయడం అలాగే నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు తప్పక పాటించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా వాడల్లో జరుగుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను స్వయంగా పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కావటి కవిత రాజు యాదవ్, సురేష్ జోషి, డివిజన్ అధ్యక్షులు సోల రాజు, ఎండి యాకుబ్, యూత్ నాయకులు శివ, రాంకీ , రాజు పటేల్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలను మద్యం మత్తుకు బానిసలను చేస్తున్నారు

**రాష్ట్రంలో గల్లీకో బెల్ట్ షాపు ఘనత కెసిఆర్‌దే**

**రాష్ట్ర ఖజానాను మద్యం మత్తుతో నింపుతున్నారు**

**లిక్కర్ స్కాంలో ఇరుక్కుని తెలంగాణ ఆడపడుచుల పరువు తీస్తున్నారు**

**బంగారు తెలంగాణలో బెల్ట్ షాపులు కళకళ లాడుతున్నాయి**

**కాంగ్రెస్ మాజీ మంత్రి కొండా సురేఖ మరళీధర్ రావు**





**వరంగల్ ప్రభాతవార్త మార్చి 15:**
తెలంగాణ రాష్ట్టం వచ్చినంకా రాష్ట్ట ప్రజలను మధ్యం మత్తుకు బానిసలను చేసిన ఘనత కల్వకుంట్ల కుటుంబానిదేనని కాంగ్రెస్ మాజీ మంత్రి వర్యులు శ్రీమతి కొండా సురేఖ మరళీధర్ రావు అన్నారు. బుధవారం వరంగల్ తూర్పులోని 40వ డివిజన్‌లో డివిజన్ భాధ్యులు ఎండి.అక్తర్, రామ్‌దేవ్, మోహిన్ ఆద్వర్యంలో ఉర్సు బోడ్రాయి, కరీమాబాద్, నాగమయ్య టెంపుల్ తదితర కాలనీల్లో జోడోయాత్రను ప్రారంభించారు. టిపిసిసి అధ్యక్షుడు అనుముల రేవంత్‌రెడ్డి రాష్ట్ర స్థాయిలో ప్రారంభించిన హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా స్తానికి డివిజన్ నాయకులతో, కాలనీ వాసులతో ప్రజలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పాదయాత్రలో బాగంగా డివిజన్‌లో ప్రతి కాలనీలో స్థానిక నాయకులతో కార్యకర్తలతో అభిమానులతో కలిసి పర్యటించి డివిన్ సమస్యలను ప్రజలనుండి అడిగి తెలుసుకుంటూ పాదయాత్రను కొనసాగించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బంగారు తెలంగాణ పేరుతో రాష్ట్టాన్ని తాగుబోతుల తెలంగాణాగా మార్చిన ఘనత కెసిఆర్ కుటుంబానికే దక్కుతుందని అన్నారు. తడ్రి సలాహాలు ఇస్తే కూతురు ఏకంగా ఢల్లీలోనే లిక్కర్ స్కాం చేసి వందల కోట్లు వెనక వేసకుందని తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టారని అన్నారు. రాష్టాన్ని అప్పుల పాలు చేసి మధ్యం మత్తులో ముంచింది చాలక కేసిఆర్ కుటుంబం దేశం మీదికి బయలు దేరడం సిగ్గు చేటన్నారు. తండ్రీ కూతురు ఢిల్లీ ప్రభుత్వాన్ని స్కాంలో ఇరికించి రాష్ట్ర ప్రతిష్టను తాకట్టు పెట్టడమే కాకుండా తెలంగాణ రాష్ట్ర మహిళలను భాధ్యులను చేయడం హాస్యాస్పదం అన్నారు. కెసిఆర్‌కు ఏం తీసిపోకుండా తూర్పు ఎమ్మెల్యే కబ్జాలకు అంతు లేకుండా పోయిందని నక్సలైట్లు బెధిరంపు లేఖల వరకు రావడం ఎమ్మెల్యే కబ్జాభాగోతాలకు నిదర్శనం అన్నారు. మరోమారు ఎమ్మెల్యే నరేందర్‌ను గెలిపిస్తే సామాన్య ప్రజల ఇండ్లకు కూడా భద్రత ఉండదని అక్రమ కేసులు, తూర్పు నియోజకవర్గం కబ్జాలమయం అవుతుందని హెచ్చరించారు. తూర్పు ప్రజలకు ప్రశాంత వాతావరణం కావాలంటే కాంగ్రెస్‌కు ఓటు వేసి కొండా దంపతులను గెలిపించాలని అప్పుడే సామాన్యులకు రక్షణ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నల్గొండ రమేశ్, మీసాల ప్రకాశ్, మడిపెల్లి కృష్ణ, కోడెం శివకృష్ణ, కత్తెర శాల శ్రీధర్, కూచన రవిందర్, సందెల లాజర్, బత్తుల వినోధ్, నారగోని స్వప్న మురళి, విజయలక్ష్మి, రజిత తూర్పు నియోజక వర్గ ప్రజలు కాలని వాసులు నాయకులు కార్యర్తలు కొండా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




## ఎవివి కళాశాల అధ్యాపకురాలికి పిహెచ్‌డి ప్రదానం



**వరంగల్ ప్రభాతవార్త మార్చి 15:**
వరంగల్ లోని ఎవివి కళశాల కామర్స్ అధ్యాపకురాలుగా విధులు నిర్వహిస్తున్న శ్రీమతి స్రవంతికి తెలంగాణ యూనివర్సిటీ పిహెచ్‌డి ప్రదానం చేశారు. ఈ సంధర్బంగా ఎవివి డిగ్రీ కళాశాల యాజమాన్యం డా.చందా విజయ్ కుమార్, అధ్యాపక భృంధం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సంజీవరావు, డా.భుజేంధర్ రెడ్డిల అధ్యక్షతన పుష్కగుఛ్చాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం శ్రీమతి స్రవంతి మాట్లాడుతూ ప్రొఫెసర్ యం.యాదగిరి పర్యవేక్షనలో తెలంగాణ యూనివర్సిటీకి సమర్పించిన ఇంపాక్ట్ ఆఫ్ టెక్నాలజీ ఆన్ ఫర్‌ఫామెన్స్ ఆఫ్ బ్యాంక్స్ ఎ స్టడీ అనే అంశంపై యూనివర్సిటీ అధికారులు పిహెచ్‌డి ప్రధానం చేశారని తెలిపారు. ఈ పిహెచ్‌డి సాధించడానికి సహాకరించిన గురువులకు కళాశాల అధ్యాపకులకు సహాచర ఉధ్యోగులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రవిందర్, డా.వేణుగోపాల్, కళ్యాణి, అర్చన, భవాణి, తదితరులు ఉన్నారు.

## పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

**హసన్‌పర్తి ప్రభాతవార్త మార్చి 15:**
పేదల సంక్షేమమే తెలంగాణ రాష్ట్ర ప్రభత్వ లక్ష్యం అని బిఆర్ఎస్ జిల్లా నాయకులు చల్లా వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రానికి చెందిన కునమల్ల రాణికి మంజూరైన లక్ష రూపాయల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును వర్దన్నపేట ఎమ్మెల్యే వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఆరూరి రమేశ్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ జిల్లా నాయకులు చల్లా వెంకటేశ్వర్ రెడ్డి అందించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాదుతూ కెసిఆర్ పేద ప్రజలకోసం ఎన్నో సంక్షేమ పధకాలు ప్రవేశ పెట్టారని అందులో సిఎం రిలీఫ్ ఫండ్ పేదప్రజల ఆరోగ్య సంజీవిని అని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రజల పక్షం ఎప్పుడూ ఉంటుందని కెసిఆర్ కెటిఆర్ పాలనలో అనేక మార్లు రుజువు అయ్యిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు సూర ప్రమోద్, పులెంట్ల శ్రీధర్, చిర్ర రాజేశ్, మట్టెడ ఫౌల్, కన్నెబోయిన రాజు, చిర్ర సోమయ్య, కర్ర సాంబశివ రెడ్డి, బండ సాయి రెడ్డి, చిర్ర శ్రవణ్, మట్టెడ అనిల్, బొక్క ప్రవీణ్, భైరి సధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కొమ్మాలు కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి జిల్లా కార్యర్శిగా ముండ్రాతి వెంకటేశ్వర్లు

**వరంగల్ ప్రభాతవార్త మార్చి 15:**



వరంగల్ జిల్లా బిజెపి కార్యదర్శిగా నగరంలోని 23వ డివిజన్ కొత్తవాడకు చెందిన ముండ్రాతి వెంకటేశ్వర్లును నియమిస్తూ వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సంధర్బంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లా కార్యదర్శిగా జిల్లా రాష్ట్ర పార్టీ గుర్తించి అవకాశం కల్పించి నందుకు సంతోషంగా ఉందని అన్నారు. రెండు ధశాబ్దాలుగా పార్టీలో చేసిన సేవలను గుర్తించి ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పార్టీ ఆదేశాల మేరకు బూతు స్థాయి నుండి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఈ అవకాశానికి సహాకరించిన రాష్ట్ర నాయకులకు జిల్లా నాయకులకు గురువులకు పెద్దలకు నాయకులు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## చివరి నిమిషంలో విద్యార్థిని పరిక్షా కేంద్రానికి చేరవేసిన పరకాల సీఐ

**నడికూడ,ప్రభాతవార్త:**
ఇంటర్ పరీక్షలు జరుగుతున్న నేపద్యంలో పరీక్షా కేంద్రానికి ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతి లేదనే నిబంధన ఉన్నందున పరిక్షా కేంద్రానికి సమయానికి చేరాలనే హడావిడిలో ఒకేషనల్ కోర్సు చదువుతున్న నందు అనే విద్యార్థి హన్మకొండ నుండి పరకాలలోని ఎస్వీ కాలేజీ పరిక్షా కేంద్రానికి భయలుదేరాడు.ట్రాఫిక్ కారణంగా ఆలస్యం కావడంతో సమయానికి వెళ్ళడం కోసం పరకాల ప్రభుత్వ జూనియర్ కాలేజీ వద్ద హాల్‌టికెట్‌తో ఆత్రుతతో నడుచుకుంటూ వెళ్తున్న విద్యార్థిని గమనించిన పరకాల సీఐ పుల్యాల కిషన్ అక్కడే ఉన్న హోంగార్డుతో ద్విచక్ర వాహనంపై పరీక్ష కేంద్రానికి సమయానికి చేరవేశారు.చివరి నిమిషంలో పరీక్షా కేంద్రానికి చేరవేయడంపై విద్యార్థి నందు సీఐకి కృతజ్ఞతలు తెలిపారు.ఒక విద్యార్థి భవిష్యత్‌కు దిక్సూచిగా నిలిచిన సీఐ కిషన్‌కు సోషల్ మీడియా ద్వారా పరకాల,నడికూడ ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు.



## కంటి వెలుగు ఇంటి నిండా వెలుగులు

**ప్రభాతవార్త-ఖిలా వరంగల్:**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని బుధవారం 34వ డివిజన్ భుపేష్ నగర్ కమ్యూనిటీ హాల్‌లో కంటి వెలుగు శిబిరాన్ని స్థానిక కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామిలో కలిసి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంధత్వ రహిత నిర్మించడం బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమనీ కంటివెలుగుతో ప్రతి ఇంట్లో వెలుగులు నిండాలని ప్రభుత్వ పథకాలు,కేసీఆర్ సంక్షేమ పాలనతో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని కంటి వెలుగు శిబిరాన్ని ప్రజలందరూ ఉపయోగించుకునే విధంగా ఆశా,అంగన్ వాడీలు ఇతర అధికారులు కంటి సమస్యలతో ఉన్న ప్రజలను కంటి వెలుగు శిబిరానికి తరలివచ్చే విధంగా సంసిద్ధపరచాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి, డివజన్ అధ్యక్షులు సతీష్, ఆర్టిఏ మెంబర్ మనోహర్, బిఆర్ఎస్ యూత్ నాయకుడు అభిలాష్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వరంగల్ జిల్లా నూతన కలెక్టర్‌గా పి.ప్రావీణ్య

**వరంగల్ ప్రభాతవార్త మార్చి 15:**
వరంగల్ జిల్లా నూతన కలెక్టర్‌గా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమీషనర్‌గా విధులు నిర్వహించిన పి.ప్రావీణ్య రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు బుధవారం భాధ్యతలు చేపట్టారు. ఈ సందర్బంగా వరంగల్ పోలీస్ కమీషనర్ ఎవి.రంగనాథ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అంధజేసిన కలెక్టర్‌కు సిపి శుభాకాంక్షలు తెలియ చేశారు. జిల్లా సమస్యలపై పూర్తిగా అవగాహన ఉందన్న కారణంగా కార్పోరేషన్ నుండి కలెక్టర్‌గా బదిలీ చేసినట్లుగా అధికారుల్లో చర్చనీయాంశంగా మారింది. వరంగల్ జిల్లాపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి సమగ్రవంతమైన అధికారులను నియమించడంలో గ్రేటర్ వరంగల్ వాసులు నీరాజనలు పలుకుతున్నారు.



జనగామ వార్త

# తార టిన్నర్ కెమికల్ కంపెనీ అనుమతులు రద్దుచేయండి

## -కలెక్టర్‌కు వినతిపత్రం అందచేసిన ఖిలాషాపురం గ్రామస్థులు



రఘునాథపల్లి, మార్చి15 ప్రభాతవార్త : మండలంలోని ఖిలాషాపురం గ్రామంలోని తార టిన్నర్ కెమికల్ కంపెనీ అనుమతులను రద్దు చేయాలని డిమాండ్‌చేస్తూ గ్రామస్థులు బుధవారం జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌లను కలిసి వినతిపత్రం అందచేశారు. గ్రామంలో టిన్నర్ కంపెనీ ఏర్పాటు చేసినప్పటి నుంచి రసాయనాల ద్వారా వచ్చే కాలుష్యం కారణంగా అనేకమంది అనారోగ్యబారిన పడ్డారని వారు కలెక్టర్‌కు వివరించారు. హైదరాబాద్ ప్రాంతానికిచెందిన వ్యాపార వేత్తలు దీనిని 2017లో స్థాపించగా ప్రమాదవశాత్తు 2020, జనవరి 31 విద్యుత్‌షార్ట్‌సర్క్యూట్‌తో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుందని అధికారులకు తెలిపారు. అగ్నిప్రమాదం చోటు చేసుకున్న సమయంలో కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులు, గ్రామస్తులు కాలుతున్న మంటలనుంచి వచ్చే పొగ కాలుష్యం కారణంగా అనారోగ్య బారిన పడి ఆస్పత్రి పాలయ్యారని వారు వివరించారు. దీంతో స్పందించిన అప్పటి జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి స్వయంగా పరిశీలన చేసి సదరు టిన్నర్ కంపెనీ అనుమతులను రద్దుచేసి మళ్లీ తెరవకుండా సీజ్ చేయడం జరిగిందన్నారు. ఈ క్రమంలో గతంలో రద్దుచేసిన కంపెనీని తిరిగి పునః ప్రారంభించేందుకు వ్యాపార వేత్తలు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారని వారు వివరించారు. ఇదిలా ఉంటే గ్రామానికి రసాయన రియాక్టర్ వాహనాన్ని తీసుకొని రాగా గ్రామస్తులు అడ్డుకుని తిప్పి పంపించారని, ఖిలాషాపురం గ్రామస్తుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని టిన్నర్ కంపెనీ అనుమతులు రద్దుచేయాలని వారు కలెక్టర్‌ను కోరారు. కార్యక్రమంలో ఖిలాషాపురం గ్రామ సర్పంచ్ ముప్పిడి శ్రీధర్, ఎంపీటీసీ అల్లిబిల్లి కృష్ణ, గ్రామస్తులు, ఉడుత రవియాదవ్, యామంకి సుధాకర్, పెంతల మైపాల్, గాదె నర్సింగరావు, సురేష్, రవి పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

## - హాజరైన మొత్తం విద్యార్థులు 4450

## - గైర్హాజరైన విద్యార్థుల సంఖ్య మొత్తం 218

జనగామ టౌన్, మార్చి15 ప్రభాతవార్త :



జనగామ జిల్లా వ్యాప్తంగా 18కేంద్రాలలో బుధవారం నుంచి ప్రారంభమైన ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు డీఐఈవో బైరి శ్రీనివాస్ తెలిపారు. జిల్లాలో జనరల్ పరీక్షలకు హాజరు కావాల్సిన విద్యార్థుల సంఖ్య మొత్తం 3350మంది కాగా 86మంది విద్యార్థులు గైర్హాజరు కావడంతో 3264మంది విద్యార్థులు 97.43శాతంమంది పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. అలాగే ఒకేషనల్ గ్రూప్‌కు చెందిన విద్యార్థుల సంఖ్య మొత్తం 1318మంది హాజరు కావాల్సి ఉండగా 132మంది విద్యార్థులు గైర్హాజరు కావడంతో 1186 మంది విద్యార్థులు 89.98శాతం పరీక్షలకు హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా జనరల్ అండ్ ఒకేషనల్ గ్రూపుల సంబంధించిన పరీక్షలకు హాజరు కావాల్సిన విద్యార్థుల సంఖ్య మొత్తం 4668 కాగా, 218మంది విద్యార్థులు గైర్హాజరు కావడంతో 4450మంది విద్యార్థులు 95.33శాతం ఇంటర్ పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు.

# సోమన్న హుండీ ఆదాయం రూ.20.83లక్షలు

పాలకుర్తి, మార్చి15 ప్రభాతవార్త :



పాలకుర్తిలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆదాయం రూ.20.83లక్షలు సమకూరినట్లు ఆలయ ఈవో రజనికుమారి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలోని కళ్యాణ మండపంలో 113రోజుల హుండీని లెక్కించినట్లు ఆమె తెలిపారు. హుండీ ద్వారా 20లక్షల 83వేల 350 రూపాయల ఆదాయం వచ్చినట్లు ఆమె తెలిపారు. మన దేశంలోనే కాకుండా ఇతర దేశాల నుంచి భక్తులు కానుకలు సమర్పించినట్లు ఆమె తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ అధికారులు, భక్తులు, సిబ్బంది, ఆలయ అర్చకులు, పాల్గొన్నారు.

# ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

కొడకండ్ల, మార్చి15 ప్రభాతవార్త : కొడకండ్ల మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం రోజున ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు తెలుగు పేపర్‌ను మొత్తం 230మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా ఐదుగురు విద్యార్థులు గైర్హాజరు కావడంతో 225మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ చాగంటి శ్రీనివాస్ తెలిపారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక అక్షయపాత్ర

## - అభివృద్ధి నిరంతర ప్రక్రియ

## -ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య



స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి15 ప్రభాతవార్త : రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక అక్షయపాత్ర లాంటిదని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. మండలంలోని జిట్టెగూడెం తండా, రాఘవాపూర్ గ్రామంలో సీఆర్ఆర్ నిధుల నుంచి చేపట్టిన బీటీరోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే రాజయ్య బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ జిట్టెగూడెం తండా గ్రామంలో రూ.1.20కోట్ల అంచనా వ్యయంతో జిట్టెగూడెం నుంచి మల్లన్నగండి వయా నారాయణ లొద్దితండా వరకు అదేవిధంగా రాఘవాపూర్ నుంచి గిద్దబండతండా, తాటికొండ వరకు సీఆర్ఆర్ నిధుల నుంచి రూ.4కోట్ల అంచనా వ్యయంతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. పల్లెల్లో మౌలిక సదుపాయాల కల్పనతోపాటు గ్రామాలను అన్నిరంగాల్లో అభివృద్ధదనదిశ చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అలాగే మండలంలోని ఆయా గ్రామాలకు ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులనుంచి మంజూరైన సీసీరోడ్ల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్యే ఈసందర్భంగా సూచించారు. ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి చేపట్టే ప్రతీ పనిని కూడా మార్చి 31లోపు పూర్తి చేయడమే కాకుండా అందుకు సంబంధించిన ఎంబి రికార్డు చేయించుకున్నట్లయితే జూన్‌నెల వరకు డబ్బులు రావడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రతీ పనిని కూడా నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని ప్రజాప్రతినిధులను అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లాస్టాండింగ కమిటీ చైర్మన్ మారపాక రవి, వైస్‌ఎంపీపీ చల్లసుధీర్‌రెడ్డి, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి ఆకుల కుమార్, సర్పంచ్ మాలోతు లలిత, హన్మంత్‌నాయక్, కందుల శ్రీలత శ్రీనివాస్, ఉపసర్పంచ్ బానోతు రవీందర్‌నాయక్, కాసాని మల్లయ్య, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, మాజీసర్పంచ్ నాగరబోయిన శ్రీరాములు పాల్గొన్నారు.

# సాగునీరందించి రైతులను ఆదుకోవాలి

## -టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర



స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి15 ప్రభాతవార్త : దేవాదుల ద్వారా యాసంగి పంటకు సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర కోరారు. బుధవారం ఆమె మాట్లాడుతూ స్టేషన్‌ఘన్‌పూర్‌లోని రిజర్వాయర్ పరిధిలోని చాగల్లు కెనాల్ కాలువ పరిసర ప్రాంతాల రైతుల పంటలకు సాగునీరందక పొట్టకొచ్చిన పంటలు ఎండిపోతున్నందున రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లోని దేవాదుల ప్రాజెక్టు కింద ఎస్ఆర్ఎస్పీ రిజర్వాయర్ అప్పటి కాంగ్రెస్ నరపభుత్వం హయాంలో డాక్టర్‌వైఎస్ఆర్ సీఎంగా ఉన్నప్పుడు నిర్మాణం చేయించడం జరిగిందన్నారు. ఈ రిజర్వాయర్ ద్వారా దానికింద ఉన్న వందల ఎకరాల భూములకు సాగునీరు అందించి సంవత్సరానికి రెండువంటలు పండేలా సస్యశ్యామలం చేసి రైతుల పక్షపాతిగా నిలిచింది కాంగ్రెస్‌పార్టీ మాత్రమేనన్నారు. ఘన్‌పూర్ ఆయకట్టు కింద ఉన్న రైతులు చాగల్లు కెనాల్ కాలువ కింద ఉన్న రైతులు యాసంగి పంట వేసుకోగా పొట్టదశలో ఉన్న వరినీరు వదలకపోవడంతో రిజర్వాయర్ కింద ఉన్న వందల ఎకరాల పంటలు ఎండిపోతున్నాయన్నారు. ఇటు సమయానికి కరెంటు లేక అటు నీళ్లురాక రైతులు అరిగోస పడుతున్నారన్నారు. కళ్లముందే రిజర్వాయర్ నుంచి మంత్రి దయాకర్‌రావు తన నియోజకవర్గానికి నీళ్లు తీసుకపోవడంతో రిజర్వాయర్ పూర్తిగా ఖాళీ అయ్యిందని ఆరోపించారు. మంత్రి నీళ్లు తీసుకపోతున్న సమయంలో ఈ నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు ప్రేక్షకపాత్ర వహించడం వల్లనే నేడు రైతులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని విమర్శించారు. వారం రోజుల్లోగా నీటిని విడుదల చేయకపోతే పొలాలు పూర్తిగా ఎండిపోయి చేతికి రాకుండా చెడలు పట్టే అవకాశం ఉందన్నారు. దీనివలన రైతులు అప్పులపాలై ఆత్మహత్య చేసుకునే ప్రమాదం పొంచి ఉందని ఇందిర తెలిపారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు వెంటనే స్పందించి తక్షణమే ధర్మసాగర్ రిజర్వాయర్ నుంచి నీళ్లు రిప్పంచి ఘన్‌పూర్ రిజర్వాయర్ నింపి యాసంగి పంటకు సరిపోయే నీళ్లు అందించాలని ఆమె డిమాండ్ చేశారు. నీరు విడుదల చేయని యెడల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో వేలమంది రైతులతో ధర్నాలు చేయడం ఖాయమన్నారు.




# కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

ఖానాపురం, మార్చి 15, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మండలంలోని కొత్తూరు గ్రామంలో నిర్వహిస్తున్న కంటివెలుగు శిబిరాన్ని ఎమ్మెల్యే పెద్ది బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కంటి వెలుగు కార్యక్రమంపై డాక్టర్లు, ఆశా వర్కర్లతో మాట్లాడి శిబిరానికి ఎంత మంది ప్రజలు పరీక్షలు చేసుకున్నారని, ఎంతమందికి



ఆపరేషన్లు అవసరమని, ఎంత మందికి కంటి అద్దాలు అందుతున్నాయని చర్చించారు. అనంతరం పరీక్ష చేయించుకోవడానికి వచ్చిన గ్రామస్తులతో మాట్లాడి వారికి కావలిసిన వసతుల ఏర్పాటు చేయాలని వైద్యులను సిబ్బందిని కోరారు. ఎమ్మెల్యే వెంట ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి, ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, ఎంపిటిసిలు, సర్పంచ్, మెడికల్ ఆఫీసర్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు వెంటనే నష్టపరిహారం అందించాలి

నర్సంపేట, మార్చి 15, ప్రభాతవార్త

నియోజకవర్గంలో వడగల్ల వానతో పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహాన్ని అందించాలని కోరుతూ నర్సంపేట నియోజకవర్గ బిజెపి నాయకులు డా.గోగుల రాణాప్రతాప్‌రెడ్డి వరంగల్ కలెక్టర్‌కి వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం జనవరి 2022లో పంట నష్ట సర్వేకు నియోజకవర్గ ప్రజాప్రతినిదులు అధికారులు, రాష్ట్ర మంత్రులు, విచ్చేసి పరిశీలించారు. నర్సంపేట నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో 16097 మంది రైతులకు 18000 ఎకరాలు, ఎకరానికి మిర్చికి రూ.5400 చొప్పున ఎకరానికి మొక్కజొన్న 3333 చొప్పున నష్టపరిహారం ప్రభుత్వం ద్వారా మంజూరి అయిందని వెంటనే కలెక్టర్ అకౌంట్లో జమ చేయడం జరిగింది. కాని నేటి వరకు రైతులకు నష్టపరిహారం అందలేని ప్రభుత్వ యంత్రాంగం



స్పందించి వెంటనే నష్టపరిహారం అందించాలని వారు కోరారు. ఈ వినతిపత్రం కార్యక్రమంలో ఆరు మండలాల బిజెపి అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ

పాలకుర్తి, మార్చి15 ప్రభాతవార్త :

మండలంలోని చెన్నూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను సేవాలాల్ సేన జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం అందించారు. సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు శంకర్‌నాయక్ ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని సేవాలాల్‌సేన జిల్లా నాయకుడు అనిల్‌చౌహాన్ మాట్లాడుతూ సేవాలాల్ సేన తరుపున తాను చదివిన పాఠశాలకు వచ్చి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను అందించడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. సేవాలాల్‌సేన తరుపున ఉచిత సేవలు అందించడానికి అంబులెన్స్ ప్రారంభించడం జరిగిందన్నారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు అందరు టెన్ బై టెన్ తెచ్చుకోవాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా నాయకులు పాఠశాల హెచ్ఎం, సిబ్బంది పాల్గొన్నారు.

## కాన్షిరాం జయంతి వేడుకలు

చిల్పూర్, మార్చి15 ప్రభాతవార్త :

చిల్పూర్ మండలం శ్రీపతిపల్లిలో కాన్షిరాం 89వ జయంతి సందర్భంగా వేడుకలను నియోజకవర్గ ఉపాధ్యక్షులు మోకినపల్లి చక్రపాణి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్‌చేసి వేడుకలను నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బహుజనుల జీవితాలు రాజకీయాలతోనే మారుతాయని, చట్టసభల్లో మనం కూర్చుని చట్టాలు చెయ్యనంత కాలం అగ్రవర్ణాలు విసిరే ఎంగిలి మెతుకులకే ఆశపడి బతకాల్సి వస్తుందన్నారు. బీసీలను తిరిగి రాజులుగా చేసే ఏకైక పార్టీ బీఎస్పీ అని అన్నారు. బహుజనులకు రాజకీయ పాఠాలు నేర్పిన కాన్షిరాం పనివిధానాన్ని అమలు చేసి డా.ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ నాయకత్వంలో బహుజన రాజ్యం సాధిస్తామని ఆయన అన్నారు. కార్యక్రమంలో మహిళ అధ్యక్షురాలు గంగారపు రజని, మండల అధ్యక్షులు తొందూరి భరత్, ఉపాధ్యక్షులు మోతె సురేష్, కొమురయ్య, ముత్యాల కుమార్, సంపత్, బాబు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బీఎన్ఆర్‌కెఎస్ పరామర్శ

రఘునాథపల్లి, మార్చి15 ప్రభాతవార్త :



మండలంలోని ఇబ్రహీంపురం గ్రామానికిచెందిన భవన నిర్మాణ రంగాల కార్మికసంఘం రఘునాథపల్లి మండల ప్రధాన కార్యదర్శి పోకల శ్రీనివాస్ సోదరుడు పోకల ఆంజనేయులు అనారోగ్యంతో మృతిచెందగా బుధవారం బీఎన్ఆర్‌కెఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి రాసమల్ల కొమురయ్య ఆధ్వర్యంలో పరామర్శించారు. కార్యక్రమంలో వాతల యాదగిరి, గొడిశాల ఐలేష్, తోటి అంజయ్య, కొమ్మగళ్ల కృష్ణ, బొమ్మర్ల యాకయ్య, పసుల ఏలియా, కడారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్పీఎస్సీ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి పదవి నుంచి తొలగించాలి



నర్సంపేట, మార్చి 15, ప్రభాతవారతన

పేపర్ లీకేజీల వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఎబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారులు, నిరుద్యోగుల విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారుల నిర్లక్ష్యం వల్లనే పేపర్ లీకేజ్ అయిందన్నారు. వారి యొక్క తప్పిదం వల్ల విద్యార్థుల నిరుద్యోగుల జీవితాలు అయోమయంలో పడ్డాయన్నారు. దీనికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే నిర్లక్ష్యం వహించిన టీఎస్పీఎస్ చైర్మన్ జనార్ధన్‌రెడ్డిని పదవి నుంచి తొలగించాలన్నారు. అలాగే ఈ పేపర్ లీకేజీల వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి నింధితులపైన కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వంశీకుమార్, రమేష్, రాజు, నవీన్, శివ తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో ధర్మారావుపేట విద్యార్థుల ప్రతిభ



ఖానాపురం, మార్చి 15, ప్రభాతవార్త

జిల్లా స్థాయి కరాటే పోటీల్లో మండలంలోని ధర్మారావుపేట జడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చినట్లు ఉపాధ్యాయులు పతంగి నవీన్ తెలిపారు. ప్రతిభ సాధించిన విద్యార్థుల్లో అలువాల అక్షయ, కే.యామిని, బి.వర్షిత, ఎన్.ప్రియాంక, ఓ.నవ్య, బి.ఐశ్వర్య, కే.శ్రీజలు ఉండగా విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సర్పంచ్, ఉపాధ్యాయులు అభినందించారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాల్దె సిద్దిలింగం

జనగామ, మార్చి15 ప్రభాతవార్త :

జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పెంబర్తి గ్రామానికి చెందిన బాల్దెసిద్దిలింగంను నియమిస్తూ బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. బాల్దె సిద్దిలింగంతోపాటు 17మందితో కూడిన కమిటీని ప్రకటించింది. వైస్‌చైర్మన్‌గా ముసిపట్ల విజయ్‌కుమార్, కమిటీ సభ్యులుగా మాల రాజు, శివరాత్రి రాజ్‌కుమార్, నూనెముంతల యాకస్వామి, బస్వగాని బాలమల్లేశ్, సెవెల్లి మధుసూదన్, గువ్వల రవి, ఋషిగంపల ఆంజనేయులు, ధర్మ జయప్రకాశ్‌రెడ్డి, అజ్మీరా మంగమ్మ, సుధగాని సంజీవ, మాశెట్టి వెంకటేశ్వర్లు, మాశెట్టి అశోక్, కమిటీ సభ్యులుగా నియామకం అయ్యారు. వీరితోపాటు జనగామ పీఏసీఎస్ చైర్మన్ జిల్లా మార్కెటింగ్ అధికారి, జిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్, మున్సిపల్ చైర్‌పర్సన్ కూడా మెంబర్లుగా ఉన్నారు. తన నియామకానికి సహకరించిన వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి, స్థానిక మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, తాటికొండ రాజయ్యలతోపాటు స్థానికప్రజా ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలియచేశారు.

## ప్రజల వద్దకు ఆర్‌టీసీ

చిల్పూర్, మార్చి15 ప్రభాతవార్త :

చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామంలో ప్రజల వద్దకు ఆర్‌టీసీ అనే కార్యక్రమం నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ ప్రత్యూషా అధ్యక్షతన టీఎస్ ఆర్‌టీసీ డిపో మేనేజర్ పి.శ్రీనివాసరావు ఆర్‌టీసీ పథకాలు, వాటి ఆవశ్యకత గురించి తెలియచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌టీసీ ప్రజా రవాణా సంస్థ దీనిని అందరు ఆదరించాలని, స్కూల్ పిల్లలకు ఉచిత బస్‌పాస్‌లు, కాలేజీ పిల్లలకు రాయితీతోకూడిన బస్సు పాస్‌పాలు వికలాంగులకు 50శాతం రాయితీతో ఉచిత ప్రయాణనకు అనుమతి అలాగే అడ్వాన్స్ లేకుండా అద్దెబస్సులు ఇస్తున్నామని తెలియచేశారు. కార్యక్రమంలో ఆర్‌టీసీ ఎస్‌బీఐ, గ్రామ ఉపసర్పంచ్ గోగిడి అనురాధ, వార్డుసభ్యులు, గ్రామ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్‌గా ముసిపట్ల విజయ్

రఘునాథపల్లి, మార్చి15 ప్రభాతవార్త :

జనగామ వ్యవసాయ మార్కెట్‌కమిటీ పాలకవర్గాన్ని మంగళవారం రాత్రి ప్రకటించారు. రఘునాథపల్లి మండలం నుంచి వైస్‌చైర్మన్, ముగ్గురు డైరెక్టర్లకు అవకాశం దక్కింది. గోవర్థనగిరి గ్రామానికిచెందిన ముసిపట్ల విజయ్ వైస్‌చైర్మన్‌గా, వెల్ది గ్రామానికిచెందిన నూనెముంతల యాకస్వామిగౌడ్, ఖిలాషాపురంకు చెందిన శివరాత్రి రాజు, నిడిగొండకు చెందిన మాల్ల రాజులను డైరెక్టర్లుగా నియమించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

## జన చైతన్య యాత్రను జయప్రదం చేయండి

నెక్కొండ, మార్చి 15, ప్రభాతవార్త

17న వరంగల్‌లో జరిగే సీపీఎం నిర్వహించే బిజెపి మతోన్మాద కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా, సంక్షేమ మతసామరస్యం ప్రజాస్వామ్యం సామాజిక న్యాయం కోసం సీపీఎం అఖిల భారత కమిటీ పిలుపులో భాగంగా వరంగల్ నగరంలోని అజమ్‌జాహి మిల్ గ్రౌండ్‌లో జరిగే జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి ఈదునూరి వెంకన్న మండలంలోని పత్తినాయక సాయిరెడ్డిపల్లి ప్రచారం నిర్వహించారు.

## బక్కి అశోక్ జన్మదిన వేడుకలు

నెక్కొండ, మార్చి 15, ప్రభాతవార్త

నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ జన్మదిన వేడుకలు బుధవారం ఆ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకోగా మాజీ ఎమ్మెల్యే, ఏఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి కేక్ తినిపించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు రంజిత్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, ఓబీసీ జిల్లా ప్రధాన ఆర్యదర్శి రాచకొండ రఘు, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు గై.లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లి సుబ్బారెడ్డి, కొమ్ము రెడ్డి సుధాకర్‌రెడ్డి,పాల్గొన్నారు.

# గని మేనేజర్‌కు సమస్యలపై వినతి పత్రం



కోల్‌బెల్ట్, మార్చి15, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియాలోని కేటికే 1వ గనిలో కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గని మేనేజర్ వెంకట్రావుకు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు ఏబూసి ఆగయ్య, ఫిట్ సెక్రటరి కొచ్చేర్ల రవికుమార్, నాయకులు అన్నాడి మల్లారెడ్డి, రత్నం అవినాష్ మాట్లాడుతూ క్యాప్ ల్యాంప్స్ సరిగా వెలగటం లేదని, ట్రేడ్స్‌మెన్‌లకు హెల్పర్‌లను ఇవ్వాలని, పాత పద్ధతిలో క్యాంటీన్ తెరిపించి కార్మికులకు అల్పాహారం అందించాలని, కార్మికులకు బూట్లు పంపిణీ చేయాలని, గనిలో మ్యాన్ పవర్ లేనందున తక్కువ మందితో ఎక్కువ పనిచేయించటం వలన శ్రమదోపిడికి గురవుతున్నారని అన్నారు. జనరల్ షిఫ్టులో జన్మభూమి పేరుతో వెట్టిచాకిరి చేయిస్తున్నందున రద్దు చేయాలని, కొత్త టబ్బులను తీసుకురావాలని, సర్వే డిపార్ట్‌మెంట్ వారికి కొత్త గదిని ఏర్పాటు చేయాలని, బదిలీ వర్కర్‌లకు బాక్స్ సదూపాయం కల్పించాలని, సర్ఫేస్ హాలర్‌ల వద్ద కూలర్లు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## బంగారం లాంటి సింగరేణి ఉద్యోగంను కాపాడుకోవాలి

కోల్‌బెల్ట్, మార్చి15, ప్రభాతవార్త



బంగారం లాంటి సింగరేణి ఉద్యోగంను కాపాడుకోవాలని భూపాలపల్లి ఏరియా సింగరేణి జీఎం బళ్లారి శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని మైన్స్ అండ్ రెస్క్యూ స్టేషన్ సమావేశ మందిరంలో బుధవారం గైర్హాజర్ కార్మికులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా భూపాలపల్లి ఏరియాలో వివిధ గనులలో 73 మంది గైర్హాజర్ కార్మికులను కౌన్సిలింగ్‌కు పిలవగా 47 మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ తెలంగాణలో సింగరేణి సంస్థకు మంచి పేరుందని, అటువంటి సంస్థలో ఉద్యోగం రావటం అదృష్టంగా భావించాలని, ఉన్న ఉద్యోగంను కాపాడుకోవాలంటే విధులకు సక్రమంగా హాజరు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం వెంకటయ్య, ఏజిఎం జోతి, అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ బి శ్యాంప్రసాద్, కార్మిక సంఘాల నాయకులు ఏబూసి ఆగయ్య, మోటపలుకుల రమేష్, సేవా కార్యదర్శి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## న్యూట్రిన్ కిట్లను నేరుగా అందించాలి

**-ఎన్‌జిఓ ఛైర్మన్ సర్వ శరత్**

చిట్యాల, మార్చి 15, ప్రభాతవార్త

గర్భిణీల సంరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్నా న్యూట్రిన్ కిట్లను నేరుగా అందించాలని ఎన్జీఓ, సామాజిక కార్యకర్త సర్వ శరత్ కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత మూడు మాసాల క్రితం గర్భిణీల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా న్యూట్రిన్ కిట్లను పంపిణీ చేయడం తెలిసిందే. అయితే గర్భిణీలు ఆసుపత్రులకు రావడం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. జిల్లా, మండల అధికారులు స్పందించి న్యూట్రిన్ కిట్లను నేరుగా బాధితుల వద్దకు చేర్చాలని కోరారు.

## 24న కాళేశ్వర ఆలయ హుండీల లెక్కింపు

కాళేశ్వరం(కాటారం), మార్చి 15, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి ఆలయ హుండీలను ఈనెల 24 ఉదయం 10గంటలకు విప్పి డబ్బు లెక్కించుటకు నిర్ణయించినట్లు ఆఆలయ ఈఓ మహేష్ బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున అందరూ సకాలంలో హజరై డబ్బు లెక్కించుటకు సహకరించాలని వారు కోరారు.

## నేటి మండల సభను విజయవంతం చేయాలి

**-ఎంపిపి దావు వినోద-వీరారెడ్డి**

చిట్యాల, మార్చి 15, ప్రభాతవార్త

చిట్యాల మండల సర్వసభ్య సమావేశం గురువారం జరుగుతుందని ఎంపిపి దావు వినోద-వీరారెడ్డి తెలిపారు. సమావేశానికి సర్పంచ్‌లు, ఎంపిటీసీలు హజరై విజయవంతం చేయాలని కోరారు. మడంలంలోని వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికలతో సర్వసభ్య సమావేశానికి హజరు కావాలని అన్నారు. మండల సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ముఖ్య అతిధిగా హజరుకానున్నట్లు ఎంపిపి తెలిపారు.

## ఉద్యమకారులను ఆదుకోవాలి : ఎడవల్లి

పాల్వంచ, మార్చి 15 - ప్రభాతవార్త:

తెలంగాన రాష్ట్ర సాధనలో ముఖ్య పాత్ర పోషించిన ఉద్యమకారులకు జరిగిన అన్యాయాన్ని ప్రశ్నిసూనత ఉద్యమకారులను ఆదుకోవాలని పాల్వంచ పట్టణంలో చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ సంఘీబావం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో తెలంగాణాను వ్యతిరేకించిన వారుకేసీఆర్ పక్కన అధికారంలోకూర్చున్నారని, ఉద్యమకారులను హీనంగా తెలంగాణ ద్రోహులను వీరులుగా చూపి వారిని అందలం ఎక్కించారని, కోదండరాం లాంటి వారినే కేసీఆర్ తన అధికార దాహం కోసం పక్కన పెట్టారని, వ్యక్తులను, వ్యవస్థలను వాడుకొని వదిలేయడం కేసీఆర్‌కు తెలిసినంత ఎవరికీ తెలియదని అన్నారు. నూకల రంగారావు, పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేత

కాటారం, మార్చి 15, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో జనసేన పార్టీ 10వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పండ్ల పంపిణీ చేసినట్లు జిల్లా నాయకులు జేరుపోతుల సనత్ కుమార్ తెలిపారు. కాటారం మండలకేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల పది విద్యార్థులకు కాటారం ఒడల నాయకులు జనగాం పవన్ ఆధ్వర్యలో పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా జనసేన జిల్లా నాయకులు సనత్ కుమార్ పాల్గొని విద్యార్థులకు విద్యా సామాగ్రిని అందజేశారు. విద్యార్థులు భవిష్యత్తులో తమ లక్ష్యాలను సాధించాలని, మంచి ఉద్యోగాలు చేయాలని, నేటి బాలలే రేపటి పౌరులని, చదువు ఒక్కటే మంచి మార్గమని విద్యార్థులకు సూచించారు. ప్రజా సమస్యల పట్ల జనసైనికులు నిరంతరం పోరాటం చేస్తామని, సమస్యల పరిష్కార మే ధ్యేయ గా ఎంచుకున్నామని, తెలంగాణలో కూడా జనసేన పార్టీని అధికారం లోకి తీసుకొస్తా మని సనత్ కుమార్ తెలియజేశారు. ఈకార్యక్రమంలో కుమ్మరి రమేష్, బండం ప్రణయ్, సురేష్, రాకేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## ఆయిల్ ఫామ్ సాగులో అంతర పంటలు వేసుకోవాలి

**-మండల వ్యవసాయాధికారి కె.సతీష్**

**-ఆయిల్ ఫామ్ సాగు చేసిన చేనుల పరిశీలన**

మహాముత్తారం, మార్చి 15, ప్రభాతవార్త



మండలంలోని పోలారం శివారులో ఆయిల్‌ఫామ్ సాగు చేసిన చేనులను బుధవారం పరిశీలించినట్లు మండల వ్యవసాయాధికారి కె.సతీష్ తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగులో అంతర పంటలుగా మొక్కజొన్న, కూరగాయలు, పప్పుదినుసులు వేసుకోవాలని సూచించారు. మండలంలో బోర్‌వెల్ సదుపాయం ఉండి, నీరు నిల్వ ఉండకుండా ఇంకిపోయు స్వభావం గల నేల ఉండి, చేనుకు దారి సదుపాయం ఉండి, ఆయిల్ ఫామ్ పంట వేయడానికి ఆసక్తి ఉన్న రైతులు రైతు వేదికల్లో ఏఈఓలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎకరానిరి రూ.11,400ల ఆయిల్‌ఫామ్ మొక్కలను 90% సబ్సిడీపై కేవలం 1,140కి మరియు ఎకరానికి ఒక లక్ష విలువ చేసే డ్రిప్ పరికరాలను 15వేల లోపు అందించడం జరుగుతుందన్నారు. కావున రైతులు ఈనెల 18లోపు దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి కె.సతీష్ సూచించారు.

## పెరిక సంఘం నూతన కార్యవర్గం

భూపాలపల్లిరూరల్, మార్చి15, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి మండలం పెరిక సంఘం నూతన కార్యవర్గం ఎన్నికైంది. పెరిక సంఘం మండల అద్యక్షుడుగా చంచు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా గోళ్ల రాజు, కోశాధికారిగా దిడ్డగి శ్రీనివాస్, మీడియా అధికార ప్రతినిధిగా భారత శ్రీనివాస్, గౌరవ అద్యక్షులుగా రాంనేని రవీందర్, మోటపలుకుల రమేష్, అప్పాని శ్రీనివాస్, అల్లం చంద్రయ్యలను ఎన్నుకున్నారు.

## కాన్షిరాం 89 జన్మదిన వేడుకలు

భూపాలపల్లిరూరల్, మార్చి15, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బుధవారం కాన్సిరాం 89వ జన్మదిన వేడుకలు ఎంఆర్‌పిఎస్ ఆద్వర్యంలో నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ టిఎస్ భూపాలపల్లి నియోజక వర్గ ఇంచార్జీ శీలపాక హరీష్ అద్యక్షత వహించగా రాష్ట్ర నాయకులు కోడేపాక సంజీవయ్య, రేణుకుంట్ల మహేష్, మేకల ఓంకార్, దుర్గం బిక్షపతి, పసుల కుమాం పాల్గొన్నారు.

# పేరుకే డోర్నకల్ నియోజకవర్గం

## - పరిపాలన అంతా మరిపెడ నుండే-నూతన మున్సిపాలిటీపై దృష్టిపెట్టేదెప్పుడు

**డోర్నకల్,మార్చి15,(ప్రభాతవార్త):** ఒకప్పుడు దక్షిణమధ్య రైల్వేకు జంక్షన్‌గా ఉన్న డోర్నకల్ అంతేకాకుండా నియోజకవర్గంగా, ఇటీవల మున్సిపాలిటీగా ఏర్పడి సుమారు 5సంవత్సరాలు కావోస్తున్నా పట్టణ ప్రజలకు అభివృద్ధి మాత్రం అంతంత మాత్రంగానే చేపడుతున్నారు. అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు మహబూబాబాద్ జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా ప్రతి మున్సిపాలిటీ అభివృద్ధికి 25నుండి50కోట్లు మంజూరు చేసిన విషయం విదితమే. ఆ ప్రకటన చేసి నెలలు గడుస్తున్నా నిధులు మంజూరైన ప్పటికీ డోర్నకల్ మున్సిపాలిటీని పాలకమండలి అభివృద్ధికి ఖర్చుచేయడంలో కొంత నిర్లక్ష్యాన్ని వ్యవహరిస్తుందనే విమర్శలు సొంత పాలకమండలి సభ్యులతోపాటు సామాన్య ప్రజల




నుండి వస్తున్నాయి. అలాగే రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు 20కోట్లు మంజూరు చేయగా కూరగాయాల మార్కెట్, సీసీరోడ్లు, సైడ్‌కాల్వలు ఇలా చెప్పుకుంటూ పోతే అనేక అభివృద్ధి పనులు అలాగే ఉన్నాయని మున్సిపాలిటీగా ఏర్పడితే అభివృద్ధి జరుగుతుందని చెప్పిన ప్రజాప్రతినిధులు మున్సిపాలిటి అయినాకూడా నిధులు మంజూరైనప్పటికీ అభివృద్ధి మాత్రం కనబడడం లేదని ఆరోపిస్తున్నారు. కనీసం బస్సు సౌకర్యంతో పాటు రహదారుల వెడల్పు నిర్మాణం, అనేక సమస్యలు ఉన్నాయని, నియోజకవర్గ కేంద్రంలో జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలని గత అనేక సంవత్సరాల నుండి డిమాండ్‌లు ఉన్నాయి. అయినప్పటికీ ఏ ఒక్క పనిని కూడా పూర్తికాకపోవడం పేరుకే డోర్నకల్ నియోజకవర్గం అని పరిపాలన అంతా మరిపెడ నుండే ప్రజాప్రతినిధులు కొనసాగిస్తున్నారని ఆరోపిస్తు న్నారు. ఇప్పటికైనా డోర్నకల్ అభివృద్ధిపై దృష్టిపెట్టి పనులు పూర్తిచేయాలని ప్రజలు కోరుతున్నారు.

# అంగన్వాడీ సెంటర్‌లలో శిశుమాసోత్సవాలు

**కురవి,మార్చి15,(ప్రభాతవార్త):** మండలంలోని సుదనపల్లి అంగన్వాడీ సెంటర్‌లో అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం-2023 సందర్భంగా శిశుమాసోత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం అంగన్వాడీ సూపర్‌వైజర్ మహదున్నీసాబేగం మాట్లాడుతూ.. చిరుదాన్యాల ప్రాదాన్యత, గర్భిణీ స్త్రీలలో పోషకాహారలోపం గురించి వివరించారు. బాల్యవివాహాలను అరికట్టాలని, అలాంటి సంఘటనలు ఏమైనా జరిగినా వెంటనే 1098నెంబర్‌కు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుస్స పూలమ్మ, ఎంపిటిసి అడిదల దేవేందర్, ప్రధానోపాద్యాయులు వెంకన్న, ఏఎన్ఎం భాగ్యమ్మ, ఆశావర్కర్స్ హేమలత, శ్రీలత, చైల్డ్‌ప్రోటెక్షన్ సభ్యులు అనిల్,ఖాజామియా,



అంగన్‌వాడీటీచర్స్ జ్యోతి, నాగేంద్ర, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

-బలపాలలో..

శిశుమాసోత్సవాలలో భాగంగా మండలంలోని బలపాల గ్రామశివారు లింగ్యతండా అంగన్వాడీ సెంటర్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం అంగన్వాడీ సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి మాట్లాడుతూ.. చిరుధాన్యాలు ఆహారంలో భాగంగా తీసుకోవాలన్నారు. ఐరెన్ ట్యాబ్లెట్, కాల్షియం టాబ్లెట్స్ తప్పనిసరిగా



ఉపయోగించాలని, 0నుండి 6నెలల పిల్లలకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. అంగన్వాడీ సేవలను గ్రామాలలోని ప్రతి లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ రాంలాల్‌నాయక్, ఉపాద్యాయుడు వీరన్న, అంగన్వాడీ టీచర్లు దేవమణి,కుమారి, ఆయాలు కొంటి,విజయ, లబ్ధిదారులు బానోత్ లలిత,బట్టువినోద, మమత, సౌందర్య, రోజా, సంధ్య,శిరీష తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు:కలెక్టర్ కె.శశాంక

**మహబూబాబాద్,మార్చి15,(ప్రభాతవార్త):** ప్రభుత్వ భూములను ఎవరైనా ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ కె.శశాంక హెచ్చరించారు. బుధవారం ఐడిఓసిలోని కలెక్టర్ చాంబర్‌లో ప్రభుత్వ భూముల పరిరక్షణపై జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్, అదనపు కలెక్టర్ అభిలాషఅభినవ్, అటవీశాఖ అధికారి రవికిరణ్‌లతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని గాయత్రిగుట్ట, స్నిగల్‌కాలనీ, హస్తినాపురం, విలాంగుల కాలనీ, నందిని నగర్ తదితర ప్రాంతాలలో మున్సిపల్ రెవెన్యూ అధికారులు



సంయుక్తంగా సమన్వయ బృందాలుగా ఏర్పడి దాడులను నిర్వహించాలన్నారు. పదిరోజుల్లో భూములను స్వాదీనం చేసుకొని ఆయా ప్రాంతాలవారిగా సర్వేనెంబర్లతో నివేదికలను ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. గతంలో ఆక్రమించిన వారి వివరాలు కూడా ఇవ్వాలన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, ఫోటోలు తీయాలని తగిన ఆధారాలు సేకరించి కేసులు నమోదు చేయాలన్నారు. భూముల పరిరక్షణ కొరకు ట్రేంచ్ కొట్టించాలని, స్థలం చుట్టూ బార్డర్‌గా మొక్కలను నాటించాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో ఆర్డివో కొమురయ్య, మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, తహశీల్దారు నాగభవాని, సీఐ సతీష్, టౌన్ ప్లానింగ్ అధికారి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాన్ని ప్రారంభించిన జీఎం

**ఇల్లెందు, (ప్రభాతవార్త):** సింగరేణి ఇల్లెందు ఏరియాలో సింగరేణి సేవా సమితి ద్వారా సీఈఆర్ క్లబ్‌లో నిర్వహిస్తున్న గ్రంథాలయాన్ని జేకే కాలనీలని బి-7 క్వార్టర్‌లో బుధవారం గ్రంథాలయాన్ని ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ సామాజిక సేవ చేయడంలో ముందు వరుసలో ఉంటుందని, సీఈఆర్ క్లబ్ నుంచి గ్రంథాలయాన్ని జేకే కాలనీకి మార్చడం ద్వారా చుట్టపక్కల ఉన్న విద్యార్థులకు, పటీ పరీక్షలకు సిద్ధం అయ్యే అభ్యర్థులకు అందుబాటులో ఉంటుందని, ఏర్పాటు చేశామన్నారు. ఈ గ్రంథాలయాన్ని అందరూ ఉపయోగించుకొని, తమ మేథాశక్తిని పెంపొందించుకోవాలని, పోటీ పరీక్షలకు అవసరమైన అన్ని పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఎస్వోటూజీఎం



మల్లారపు మల్లయ్య, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్లు జి.శ్రీహరి, కె.సాయిస్వరూప్, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్ పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## చిరుదాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం



**మరిపెడ,మార్చి15,(ప్రభాతవార్త):** ప్రతిరోజు చిరుదాన్యాలను ఆహారంగా తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు అన్నారు. బుధవారం లచ్చతండ గ్రామపంచాయతీ పరిధిలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పద్మ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా శిశువారోత్సవాలలో ఆమె పాల్గొని మాట్లాడారు. ముందుగా గర్భిణీలకు శ్రీమంతం, చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రసన కార్యక్రమాలు నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్న పౌష్టికాహారంతో ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందుతారన్నారు. ప్రతిరోజు మనం తీసుకునే ఆహారంలో జొన్నలు, సజ్జలు, కొర్రలు, రాగులు, అరిసెలు లాంటి చిరుదాన్యాలు ఉండేలా చూసుకుంటే వ్యాదులు దూరమవుతారన్నారు. మన ఆరోగ్యం మనచేతిలోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బిచ్చునాయక్, అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి రాకుండా చూడాలి



**మరిపెడ,మార్చి15,(ప్రభాతవార్త):** వేసవికాలంలో ప్రట్టణ ప్రజలకు త్రాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని మున్సిపాలిటీ చైర్‌పర్సన్ గుగులోతు సింధూరకుమారి అన్నారు. బుధవారం మున్సిపాలిటీ కేంద్రంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో నిర్మిస్తున్న డబుల్‌బెడ్‌రూం ఇండ్లను మున్సిపల్ కమీషనర్ సత్యనారాయణరెడ్డితో కలసి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. మిషన్ భగీరథ త్రాగునీరు మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి ఇంటికి చేరేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి వార్డును ప్రతిరోజు శుభ్రపరుచాలన్నారు. ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలన్నారు. ఎవరైన అక్రమంగా నూతన గృహాలు, నల్లాలు ఏర్పాటు చేసుకుంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ పరిశీలనలో ఎండి లతీఫ్, జాకీర్, వెంకన్న, చందు, వెంకటేశ్వర్లు, బాలు, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏఈ పరీక్ష రద్దుచేయాలి

**మహబూబాబాద్,నెహ్రూసెంటర్,మార్చి15,(ప్రభాతవార్త):**



ఇటీవల టిఎస్‌పిఎస్‌సి ఆధ్వర్యంలో నిర్వహించిన ఏఈ పరీక్షను రద్దుచేసి తిరిగి నిర్వహించాలని తెలంగాణ ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సంకెపల్లి శ్రీనివాసరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం టిపిసిఎల్ఏ జిల్లా అధ్యక్షుడు కుదురుపాక జనార్దన్ అధ్యక్షతన స్థానిక యూనియన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పరీక్ష లీకేజి పట్ల నిరుద్యోగులకు టిఎస్‌పిఎస్‌సి పట్ల నమ్మకం కోల్పోయారని తెలిపారు. వెంటనే చైర్మన్‌తో సహా బోర్డు సభ్యులను మార్చి పారదర్శకతను పాటించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర పత్రిక విభాగం అధ్యక్షుడు కడుదుల జనార్దన్, జిల్లా ఉపాధ్యక్షుడు నరేష్, సహయకార్యదర్శి యాదగిరి, జిల్లాకమిటీ సభ్యులు ఏకాంతం, సుమన్, ప్రసాద్, రాజిరెడ్డి, రవి, నీలం వెంకటేశ్వర్లు, కవిత, యశోద తదితరులు పాల్గొన్నారు.

# బహుజనుల రాజ్యాధికోసం మా పోరాటం : బిఎస్‌పి

నెల్లికుదురు, మార్చి 15, ప్రభాతవార్త



బహుజనులకు రాజ్యాధికారం దిశలో పోరాటం చేయడానికి కాన్షీరాం వ్యవస్థాపక అధ్యక్షులుగా ఉండి 1984లో బహుజన సమాజ్‌వాది పార్టీని ఏర్పాటు చేసి భారతదేశంలో బహుజనులకోసం కృషిచేసిన మహానాయకుడు కాన్షీరాం అని బిఎస్‌పి మహబూబాద్ జిల్లా ఇంచార్జీ దార్ల శివరాజ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో కాన్షీరాం 89వ జయంతిని పార్టీ నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయనతోపాటు పలువురు బిఎస్‌పి నాయకులు మాట్లాడుతూ... నాడు కాన్షీరాం బిఎస్‌పి పార్టీని స్థాపించినప్పుడు భారతదేశంలో 6వేల కులాల్లో వర్గీకరించిబడిన బహుజనులు 85% ఉన్నారన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్, గౌతమ బుద్ధుడు, జ్యోతిరావు పూలే, నారాయణ గురు వంటి పలువురి ఆదర్శాలతో బిఎస్‌పిని ప్రారంబించారన్నారు. ప్రస్తుతం తెలంగాణలో ప్రభుత్వాలు ప్రజల సమస్యలను పట్టించుకోకుండా స్వార్ధం కోసం రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తున్నారన్నారు. కేంద్రంలో ఇదే వైఖరీ ఉన్నందున కేంద్రంలో, రాష్ట్రంలో నేడు మాయవతి నేతృత్వం వహిస్తున్న బిఎస్‌పి పార్టీని బహుజనులు గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ఇసంపెల్లి ఉపేందర్, దార ప్రసాద్‌రావు, అభినయ్, పాల్వాయి బుచ్చి రాములు, జింక లక్ష్మన్, తప్పెట్ల చాణిక్య, తోకల నాగరాజులతోపాటు మండల నాయకులు ఆరేపెల్లి రాంబాబు, సాగర్, వంగాల క్రిష్ణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లితండ్రుల మించిన దైవం లేదు : మాజీ ఎమ్మెల్యే సుధాకర్‌రావు

నెల్లికుదురు, మార్చి 15, ప్రభాతవార్త



తల్లితండ్రులను మించిన దైవం లేదని చెన్నారు మాజీ ఎమ్మెల్యే నెమరుగొమ్ముల సుధాకర్‌రావు అన్నారు. మండలంలోని ఎర్రబెల్లిగూడెం ఎంపిటిసీ, మండల ఎంపిటీసీ ఫోరం అధ్యక్షులు బత్తిని అనీల్‌గౌడ్ తల్లి బత్తుల రామతార మృతిచెంది సంవత్సరం అవుతున్న క్రమంలో ఈ నెల 17న ప్రథమ వర్ధంతి కార్యక్రమం ఉన్నందున ఆయన ముందస్తుగా విచ్చేసి ఘన నివాళ్ళర్పించి, మనో ధైర్యాన్ని అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....నాకు వ్యక్తిగత పిఏగా అనీల్ ఎంతో నమ్మకంగా సేవలందించారన్నారు. అనీల్‌కు తల్లితండ్రులు ఇరువురు మృతిచెందడం బాదకరం అన్నారు. అనీల్‌పై నాకు ఉన్న వ్యక్తిగత అభిమానంతో నేడు ఎన్నిపనులు ఉన్నప్పటికి ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి ముందస్తుంగా రావడం సంతృప్తిని ఇచ్చిందన్నారు. ఇతరుల కష్టాన్ని తనకష్టంగా బావించి కర్తవ్యం నిర్వహించే అనీల్ ఎర్రబెల్లిగూడెం ఎంపిటీసిగా గ్రామప్రజలకు సేవలందించడం అభినందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దంపతులు ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు, వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్, బిఆర్ఎస్ యూత్ గ్రామశాఖ అధ్యక్షులు బొమ్మెర అనీల్‌గౌడ్, మెరుగు సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలు ఆరోగ్యంపై శ్రద్ధచూపాలి

తొర్రూరు రూరల్, మార్చి15, ప్రభాతవార్త



ప్రతి గర్భిణీ మహిళతో పాటు బాలింత, చిన్నపిల్లలు ఆరోగ్యంపై శ్రద్ధచూపాలని సీడిపివో జె.హైమావతి అన్నారు. బుధవారం మండలంలోని పత్తెపురంగ్రామంలో ఐసిడిఎస్ పరిధిలో మానుకోట మహిళా శిశుమాసోత్సవాలలో భాగంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం మహిళలు, చిన్నపిల్లల అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి పెడుతుందని లబ్దిదారులు అంగన్‌వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బరువు తక్కువగా ఉన్న పిల్లలను గుర్తించి వారిపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపిపి ఇట్టె శ్యాంసుందర్‌రెడ్డి, సూపర్‌వైజర్ జలగం సునిత, సర్పంచ్ గుడెల్లి సోమనర్సమ్మవెంకన్న, అంగన్వాడీ టీచర్లు శైలజ,పద్మ, ప్రేమసుద, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల వేతనాలు చెల్లించాలి

తొర్రూరు రూరల్, మార్చి15, ప్రభాతవార్త

అనునిత్యం పారిశుద్య కార్మికులు విధులలో పనిచేస్తూ సకాలంలో వేతనాలు రాక అనేక ఇబ్బందులు పడుతున్న కార్మికులకు వెంటనే వేతనాలు మంజూరు చేయాలని మున్సిపాలిటి వర్కర్స్ యూనియన్, భారత కార్మిక సంఘాల సమైక్య జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి అన్నారు. బుధవారం డివిజన్‌కేంద్రంలోని పారిశుద్య కార్మికులతో కలసి నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. మున్సిపల్‌శాఖ మంత్రి తారకరామారావు, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావులు జోక్యంచేసుకొని కార్మికుల జీతాలను వెంటనే విడుదల చేసి వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు మంగళపల్లి ప్రసాద్, ప్రధానకార్యదర్శి నర్సింహ, కోశాధికారి అర్వపల్లి వెంకన్న, శేఖర్, కుమార్, శ్రీరాములు, సోమనర్సయ్య, వెంకటేశ్, ఠాగుర్, లక్ష్మి,వెంకటమ్మ, సోమలక్ష్మి, స్వరూప, విజయ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడులకు ఆర్థికసాయం చేయాలి

తొర్రూరు రూరల్, మార్చి15, ప్రభాతవార్త




సమాజంలో ప్రతి ఒక్కరు ఏదో ఒక విధంగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సహయ సహకారాలు అందించాలని వాసవిక్లబ్,వనితక్లబ్ ప్రతినిధులు వజ్జినపల్లి అనిల్‌కుమార్, దీపలు అన్నారు. బుధవారం డివిజన్‌కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో పదొవతరగతి చదువుతున్న విద్యార్థులకు వాసవిక్లబ్ ప్రతినిధులు వెంకెట్టి జగదీశ్ లత దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని వాటర్‌బాటిల్, పెన్నులు ఇతర పరీక్ష సామాగ్రిని అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శులు చిదిరాల నవీన్‌కుమార్, నీలమ్మ, కోశాధికారి చిదిరాల మహేష్, గీత, అనిల్,దార కుమారస్వామి, చౌడవరపు రాము, పాఠశాల ఇంచార్జ్ ప్రధోపాధ్యాయులు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జన చైతన్యయాత్రను జయప్రధం చేయాలి

దంతాలపల్లి, మార్చి15, ప్రభాతవార్త

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయడంలో పూర్తిగా విఫలమయ్యారని సీపీయం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అలువాల వీరయ్య అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఈ నెల 17నుండి 29వరకు మహబూబాబాద్ జిల్లాలో నిర్వహించే జనచైతన్యయాత్రను జయప్రదం చేయాలని కోరుతూ గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకే యాత్ర చేపట్టడం జరుగుతుందని, 30న హైద్రాబాద్‌లో నిర్వహించే ముగింపుసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బండి శ్రీనివాస్, గునిగంటి మోహన్, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## జనచైతన్య యాత్ర గోడపత్రిక ఆవిష్కరణ

నెల్లికుదురు, మార్చి 15, ప్రభాతవార్త




బిజెపి మతోన్మాద, కార్పోరేట్ విధానాలను వ్యతిరేకిస్తూ, మత సామరస్యం,ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం ఈనెల 17న నిర్వహించే జనచైతన్య యాత్ర గోడపత్రికను స్థానిక విశ్రాంతి భవనంలో ఆవిష్కరించినట్లు సిపిఎం మండల కార్యదర్శి తిలక్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు బాబుగౌడ్, కారం రవి, వెంకన్న, సంపత్, కోంరయ్య, వెంకన్న, సైదులు, ఐలయ్య, ముత్తిలింగం, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## సహాయాన్ని అందించడం అభినందనీయం

నర్సింహులపేట, మార్చి 15, ప్రభాతవార్త



పేదరికంతో ఉన్న చిన్ననాటి స్నేహితునికోసం సహయం చేయడం అభినందనీయమని మండలంలోని వంతడుపల సర్పంచ్ ఎల్లు మదుసూదన్‌రెడ్డి అన్నారు. బుధవారం 1994..95 సంవత్సరంలో 10వ తరగతి బ్యాచ్‌కు చెందిన చిన్ననాటి స్నేహితుడు సైదులు పేదరికంతో ఉండటంతో తన కూమార్తె పెండ్లికోసం స్నేహితులందరూ సంఘటితమై మేమున్నామంటూ రూ.56 వేల 4వందలను ఆర్థిక సహాయంగా అందచేశారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు గుండాల బిక్షం, మహిపాల్‌రెడ్డి, రామ్మూర్తి, నరసయ్య, శ్రీనివాస్, చారీ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పరామర్శ

తొర్రూరు రూరల్, మార్చి15, ప్రభాతవార్త



ఇటీవల మున్సిపాలిటీ అభివృద్ధి కమిటీ చైర్మన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పొనుగోటి సోమేశ్వర్‌రావు తల్లి సుదేష్ణదేవి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఈ సందర్భంగా బుధవారం మాజీ ఎమ్మెల్యే నెదురుగోమ్ముల సుధాకర్‌రావు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపిపి ఇట్టె సురేందర్‌రెడ్డి, కౌన్సిలర్ అనిల్, జైసింగ్‌నాయక్, కృపాకర్‌రాజు, ఎల్లాగౌడ తదితరులు పాల్గొన్నారు.

# డిఆర్‌డిపోలో బియ్యం ఇవ్వట్లేదంటూ ఫిర్యాదు

**డిపోను తనిఖీ చేసిన తహసిల్దార్**

గూడూరు, మార్చి 15, ప్రభాతవార్త

గూడూరు గిరిజన సహకార సంస్థ డిఆర్ సేల్స్ డిపోలో ప్రజాపంపిణి బియ్యం ఇవ్వడం లేదంటూ స్థానికులు తహసిల్దార్‌కు ఫిర్యాదు చేసిన సంఘటన బుధవారం జరిగింది. ఈనెల రేషన్ బియ్యం అన్ని డీలర్‌దుకాణాల్లో ఇస్తున్నప్పటికీ డిఆర్‌డిపో తలుపులు తెరుచుకోకపోవడంతో కార్డు దారులు ఆ గ్రహం వ్యక్తం చేసారు. డిఆర్‌డిపోకు సమీపంలో మరో డీలర్ బియ్యం పంపిణీ చేస్తున్న ప్రాంతాన్ని సందర్శించేందుకు వెళ్లిన తహసిల్దార్ అశోక్‌కుమార్‌కు అక్కడ బియ్యం కోసం క్యూ కట్టిన మహిళలు డిఆర్‌డిపో పరిస్థితిపై ఫిర్యాదు చేసారు. దీంతో బియ్యం పంపిణీ చేస్తున్న డీలర్‌తో పాటు డిఆర్‌డిపోను సందర్శించిన తహసిల్దార్ అక్కడే ఉన్న ఇంచార్జి సేల్స్‌మన్‌తో తలుపులు తీయించి స్టాక్‌ను పరిశీలించారు.



కార్యాలయం నుండి సిబ్బందిని పిలిపించి పంచనామా నిర్వహించారు. పాత స్టాక్‌తో సహా డిపోలో మొత్తం 306 బస్తాల రేషన్ బియ్యం ఉండడాన్ని గుర్తించిన తహసిల్దార్ ఆ బియ్యాన్ని వెంటనే పంపిణీ చేయాలని అయోధ్యాపురం డీలర్ సీతారాంరెడ్డికి భాధ్యతలు అప్పగించారు. డిఆర్‌డిపో ఇంచార్జి సేల్స్‌మన్ స్టాక్ రిజిష్టర్, పంపిణీ రిజిష్టర్లను కూడా సందర్శన సమయంలో తహసిల్దార్‌కు చూపించకపోవడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. అక్కడి నుండే సివిల్ సప్లయ్ జిల్లా అధికారికి సమాచారమిచ్చారు. కాగా ఆ తర్వాత డిపోకు చేరుకున్న జిసిసి బ్రాంచ్ మేనేజర్ సమ్మయ్య తహసిల్దార్‌తో మాట్లాడినట్లు తెలిసింది. బొల్లెపెల్లి సమీపంలోని జిసిసి పెట్రోల్‌బంక్‌లో పని చేస్తున్న మాజీ సేల్స్‌మన్ సారయ్యను డిఆర్‌డిపోకు కేటాయించి బియ్యం లబ్దిదారులకు పంపిణీ చేయించే విధంగా చూస్తామని తహసిల్దార్‌కు హామీ ఇవ్వడంతో మళ్లీ సీన్ మారింది. డిఆర్‌డిపోలో బియ్యం పంపిణీ భాధ్యతను ప్రైవేటు డీలర్‌కు కాకుండా జిసిసి ఉద్యోగికే ఇప్పించినట్లు తెలిసింది. కాగా బుధవారం సాయంత్రం తహసిల్దార్ దగ్గరుండి కొంతమందికి బియ్యం కూడా పంపిణీ చేయించారు. మూడు రోజుల్లో ఈ నెల ప్రజాపంపిణీ ప్రక్రియ గడువు ముగుస్తున్న క్రమంలో డిఆర్‌డిపోలో ఉన్న బియ్యం స్టాక్ కార్డు దారులకు పంపిణీ చేసేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు తహసిల్దార్ అశోక్‌కుమార్ తెలిపారు.

# సినీ సంగీత దర్శకుడికి సన్మానం

కేసముద్రం, మార్చి 15, ప్రభాతవార్త

మండలంలోని పెనుగొండ గ్రామానికి చెందిన సినీ సంగీత దర్శకుడు బోలేషావలిని బుధవారం ఇంటికన్నె గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఆ గ్రామంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ తాను నిర్మించబోయే జానపదం అనే సినిమాలో తన పట్ల ఆప్యాయత ప్రదర్శించిన గ్రామస్తులకు అవకాశం కల్పిస్తానన్నారు. ఒకప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో సినిమాల్లో అవకాశాలు రావడం చాలా కష్టంగా ఉండేదని, తెలంగాణ రాష్ట్రంలో ప్రతిభకు కొదువలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రజితవెంకటేష్, అంబాల మురళి, సామాజిక ఉద్యమనేత తెలంగాణ శ్రీనివాస్, వార్డు సభ్యులు చెలగోల ముత్తయ్య, నార్లపురం మౌనిక రాజు, ఏకాంబరం, వెంకన్న పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

కేసముద్రం, మార్చి 15, ప్రభాతవార్త



మండలంలోని ఇంటికన్నె గ్రామంలో ఇటీవల మృతి చెందిన రాజులపాటి బాల రాజు, బాషిపాక రాజుల కుటుంబాలను కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ మురళీనాయక్ పరామర్శించి ఆర్థికసాయమందించారు. మండలంలో కొనసాగుతున్న హాత్‌సేహాత్ జోడో కార్యక్రమంలో భాగంగా బుధవారం కల్వల గ్రామంలో పాల్గొన్న మురళీనాయక్ ఆ కార్యక్రమం తర్వాత ఇంటికన్నె గ్రామానికి వెళ్లి మృతుల కుటుంబ సభ్యులను కలిసారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డితో పాటు దస్రునాయక్, బండారి వెంకన్న, బండారి దయాకర్, అల్లం నాగేశ్వర్‌రావు, కూరెల్లి సతీష్ పాల్గొన్నారు.

# ఆహారం అందించడంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

గూడూరు, మార్చి 15, ప్రభాతవార్త

ప్రభుత్వ వసతిగృహాలు, ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే ఆహారం విషయంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు ధనసరి రాజేష్ డిమాండ్ చేసారు. గూడూరు బుధవారం జరిగిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఆశ్రమపాఠశాలల వసతిగృహాలలో ఇటీవల నాణ్యత లేని ఆహారం, కలుషిత నీరు అందిస్తుండడం వల్ల విద్యార్థులు ఆసుపత్రుల పాలవుతున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని, అయినప్పటికీ సంబంధిత అధికార యంత్రాంగం ఈ పరిస్థితులపై పట్టింపులేని వైఖరిని ప్రదర్శిస్తున్నదని అన్నారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు మాత్రమే అధికారులు విచారణకు వచ్చి వెళుతున్నారని అన్నారు. ప్రభుత్వం హాస్టల్ విద్యార్థులకు సన్న బియ్యం అందిస్తున్నట్లు చెపుతుండగా కొన్ని చోట్ల దొడ్డు బియ్యమే వండి వడ్డిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా వసతిగృహాల్లో నాణ్యమైన ఆహారం, నాణ్యమైన విద్య అందే విధంగా అధికారులు నిరంతర చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో ఎఎస్‌పి నాయకులు దారంనరేష్, దారం సాంబరాజు పాల్గొన్నారు.

# పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో పాలకులు విఫలం

దుగ్గొండి, మార్చి 15, ప్రభాతవార్త



రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక పెట్టిన పెట్టుబడులు రాక రైతులు అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసు కుంటున్నా పాలకులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సోమిడి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని గిర్నిబావిలో గురువారం తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా సదస్సును జయప్రదం చేయాలని పోస్టర్‌ను ఆవి ష్కరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగాన్ని పట్టిం చుకోవడం లేదన్నారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు మూసివేతతో కోట్లాది మంది ఉద్యోగులు, కార్మికులు పనులు కోల్పోయి బజారున పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో లడె మోహన్‌రావు, దామోదర్‌రెడ్డి, జంగ జనార్దన్‌రెడ్డి, నల్ల విజయ్, చెన్నూరు అచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిత్యవసర సరుకుల ధరలను పెంచి సామాన్యుడిపై పెనుభారం

దుగ్గొండి, మార్చి 15, ప్రభాతవార్త

నిత్యవసర సరుకుల ధరలు పెంచి సామాన్య మానవులపై పెనుభారం మోపుతున్నారని సిపిఎం మండల కార్యదర్శి బొల్ల సాంబయ్య అన్నారు. మండల కేంద్రంలో గురువారం సిపిఎం జన చైతన్య యాత్ర ప్రారంభ సభను జయప్రదం చేయాలని పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మార్చి 15 నుండి 29 వరకు జన చైతన్య యాత్ర ఆధ్వర్యంలో వరంగల్ అజాం మిల్ గ్రౌండ్‌లో జరుగుతుందన్నారు. మోడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు కట్టబెడుతూ ప్రజలపై భారాలను మోపుతున్నారన్నారు. పెట్రోల్ డిజిల్, వంట గ్యాస్ నిత్యవసర ధరలు పెంచి నిరుపేదలపై పెనుభారం మోపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి ఓదేలు, పుచ్చకాయల నర్సింహారెడ్డి, బొల్ల కొమురయ్య, పేరబోయిన సాయిలు, లాసాని రాజేశ్వర్‌రావు, సంజీవరెడ్డి, అయిలకొమురు తదితరులు పాల్గొన్నారు.




# ఇంటర్ పరీక్షలు రాసిన దివ్యాంగులు

గూడూరు, మార్చి 15, ప్రభాతవార్త



రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం నుండి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర పరీక్షలు ప్రారంభం కాగా గూడూరు మండల కేంద్రంలోని ఇంటర్ పరీక్షా కేంద్రంలో ఇద్దరు దివ్యాంగ విద్యార్థులు పరీక్షలకు హాజరైన సంఘటన పలువురిని ఆలోచింపజేసింది. వివరాలిలా ఉన్నాయి. గూడూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతానికి చెందిన ఇద్దరు దివ్యాంగులైన తోబుట్టువులు అమీర్‌పాషా, రిజ్వానాలు ఇంటర్మీడియట్ సిఇసి గ్రూపు ప్రథమ సంవత్సరం అభ్యసిస్తున్నారు. కాగా బుధవారం నుండి వార్షిక పరీక్షలు ప్రారంభం కాగా అందరితో పాటు ఈ ఇద్దరు విద్యార్థులు కూడా పరీక్షకు హాజరై స్థానికుల దృష్టిని ఆకర్శించారు. చంద్రుగూడెంలోని నిరుపేద కుటుంబానికి చెందిన ఈ విద్యార్థులను తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ద చూపి చదివిస్తున్నారు. ప్రతి నిత్యం ద్విచక్రవాహనంపై తల్లిదండ్రులు తమ ఇద్దరు పిల్లలను కళాశాలకు తీసుకువెళ్తే వారు. పరీక్షలు రాసేందుకు బుధవారం కూడా తల్లిదండ్రులు ఎప్పటిలాగే ద్విచక్రవాహనంపై తమ పిల్లలను పరీక్షా కేంద్రానికి తీసుకువెళ్లి పరీక్ష రాయించారు. కాగా వీరిద్దరికి ప్రత్యేకంగా సీట్లు ఏర్పాటు చేస్తామని తెలిపినప్పటికీ అందరితో పాటే తమకు కేటాయించే సీట్లలోనే కూర్చొని పరీక్షలు రాస్తామని చెప్పినట్లు పరీక్షాకేంద్రం సూపరిండెంట్‌గా వ్యవహరిస్తున్న బుచ్చయ్య తెలిపారు.

# విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు బహుకరణ

గూడూరు, మార్చి 15, ప్రభాతవార్త



మండలంలోని పొనుగోడు ఉన్నత పాఠశాల నుండి వార్షిక పరీక్షలకు హాజరయ్యేందుకు సిద్ధమవుతున్న ఆ పాఠశాల ఎస్‌ఎస్‌సి విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లికొండ మధు తన స్వంత ఖర్చుతో పరీక్షా ప్యాడ్లు పంపిణీ చేసారు. ఈమేరకు బుధవారం ఆ పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు పరీక్షాప్యాడ్స్‌తో పాటు స్కేల్స్, పెన్నులు అందించిన మధు పరీక్షలు ధైర్యంగా రాయాలని, ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎంసి చైర్మన్ జమీల్, ముత్యం లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం



గూడూరు, మార్చి 15, ప్రభాతవార్త

మండలంలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండలంలోని నాలుగు ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలకు చెందిన విద్యార్థుల కోసం గూడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షా కేంద్రం ఏర్పాటు చేసారు. కాగా బుధవారం ప్రథమ సంవత్సరం తెలుగు పరీక్షలకు 210 మంది విద్యార్థులకు గాను 193 మంది విద్యార్థులు హాజరైనట్లు సూపరిండెంట్ బుచ్చయ్య తెలిపారు. కాగా పరీక్షా కేంద్రాన్ని తహసిల్దార్ అశోక్‌కుమార్‌తో పాటు పోలీసు అధికారులు సందర్శించారు. అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షల ప్రశాంత నిర్వహణ కొరకు పలు సూచనలు చేసారు. ఇదిలా ఉండగా గురువారం ప్రారంభం కానున్న ద్వితీయ సంవత్సర పరీక్షలకు గాను ఈ కేంద్రం నుండి 178 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు సూపరిండెంట్ తెలిపారు.

## నాణ్యమైన వస్తువును ఎంపికచేసుకోవడం ప్రాథమిక హక్కు



### జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

నాణ్యమైన వస్తువును ఎంపిక చేసుకోవడం వినియోగదారుడి ప్రాథమిక హక్కు అని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు. బుధవారం ప్రపంచ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని "క్లీన్ ఎనర్జీ ట్రాన్స్నేషన్ ద్వారా వినియోగదారులను శక్తివంతం చేయడం" అనే అంశంపై జిల్లా పౌరసరఫరాల శాఖ, వినియోగదారుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమాజంలో నాణ్యమైన వస్తువును ఎంపిక చేసుకోవడంలో ప్రతీ పౌరునికి హక్కు ఉందని అన్నారు. ప్రకృతిని సరియైన పద్ధతిలో వినియోగించుకోవాలని అన్నారు. వినియోగదారులు ప్రస్తుత ఆహారపు అలవాట్లను మార్చుకొని సహజ సిద్ధమైన వనరుల ద్వారా లభించే వస్తువులను వినియోగించుకుంటే ఆరోగ్యం బాగుంటుందని అన్నారు. సమాజంలో ప్రతీ పౌరుడికి భద్రత హక్కు, సమాచారం తెలుసుకునే హక్కు, ఎంపిక చేసుకునే హక్కు, విజ్ఞప్తి చేసుకునే హక్కు, పరిష్కారం పొందే హక్కు, విద్యను పొందే హక్కు ఇలా వివిధ కోణాల్లో ప్రాథమిక హక్కులు ఉన్నాయని అన్నారు. అందుకోసం ప్రతీ ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన విద్యార్థులనుద్దేశించి వినియోగదారుల హక్కుల గురించి అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, వినియోగదారుల కార్యకర్త సాధిక్‌అలీ, డీఆర్‌డీవో ప్రాజెక్టు డైరెక్టర్ జి.రాంరెడ్డి తదితరులు మాట్లాడారు. ఈ అవగాహన సదస్సులో జిల్లా సివిల్‌సప్లయ్ అధికారిణి ఎం.రోజారాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మహేందర్, మున్సిపల్ కమిషనర్ రజిత, డీఎం సివిల్‌సప్లయ్ ఎం.సంధ్యారాణి, వెల్ఫేర్ అధికారిణి జయంతి. డీపీవో వినోద్‌కుమార్, డీఎం మార్కెటింగ్ నాగేశ్వర శర్మ, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ వెంకన్న, సీపీఓ ఇస్మాయిల్, ఏడీ సర్వే ల్యాండ్ కొండల్‌రెడ్డి తదితర జిల్లా అధికారులు విద్యార్థిని విద్యార్థులు వినియోగదారుల హక్కుల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు అండగా తెలంగాణ ప్రభుత్వం

### దివ్యాంగులకు ప్రత్యేక కమ్యూనిటి హాల్

### జిల్లాలో 7500 మందికి దివ్యాంగుల పెన్షన్ పంపిణీ

### 30 లక్షలతో సహాయ పరికరాల పంపిణీ

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి**

దివ్యాంగులకు అండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. బుధవారం అంబేద్కర్ స్టేడియంలోని సింగరేణి మినీ పంక్షన్‌హాల్‌లో ఈసిఐఎల్‌చ ఏఎల్ఐఎంకో సిఎస్ఆర్ నిధులతో 536 మంది దివ్యాంగులకు సహాయ పరికరాల పంపిణీ కార్యక్రమంను జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రాతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి ఎంఎల్ఎ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ దివ్యాంగులకు సహాయ పరికరాలు, ప్రభుత్వ హెల్త్ సెంటర్‌లకు డెలివరీ టేబుల్ బెడ్స్, మెడికల్ పరికరాలు అందించుటకు ముందుకు వచ్చి సిఎస్ఆర్ నిధులు ఖర్చు చేసేందుకు ముందుకు వచ్చిన ఆయా సంస్థలకు కృతజ్ఞతలు తెలిపారు. దేశంలోనే అత్యధికంగా పెన్షన్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం మాత్రమే అని, సీఎం కేసిఆర్ నాయకత్వంలో ఇది సాధ్యమవుతుందని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా దివ్యాంగులకు ప్రతి నెల 3016 పెన్షన్ అందిస్తుందని, మన జిల్లాలో 7500 మందికి ఆసరా పెన్షన్‌లు అందుతున్నాయన్నారు. ప్రతి సంక్షేమ పథకాల్లో దివ్యాంగులకు ప్రత్యేక కోటా కేటాయిస్తుందని, మన జిల్లాలో తొలిసారిగా దివ్యాంగులకు సంక్షేమ భవనం నిర్మించటం జరిగిందని అన్నారు. పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లలో దివ్యాంగులకు సైతం కేటాయింపు చేస్తామని ప్రకటించారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థుల కోసం వాహనాలు అందజేస్తున్నామని, రాష్ట్రంలో రెండవ విడత దళిత బందు అమలుకు చర్యలు తీసుకుంటున్నామని, దళిత వర్గంలో దివ్యాంగులను గుర్తించి వారికి ప్రాధాన్యత కల్పిస్తామని వెల్లడించారు. దివ్యాంగులకు జిల్లాలో ఆసరా పెన్షన్‌ల కోసం సదరం సర్టిఫికెట్ ఇబ్బంది ఎదురైన సందర్భంలో ప్రత్యేక చర్యలు తీసుకుని పరిష్కరించటం జరిగిందని కలెక్టర్ భవేశ్‌మిశ్రా వెల్లడించారు. కార్యక్రమంలో భాగంగా దివ్యాంగులకు ట్రైసైకిల్స్, పరికరాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్ధూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, ఈసిఐఎల్ ప్రతినిధులు వేణుబాబు, భవాని శంకర్, షాకిర్ అల్లం, రాజేష్, సీపీఓ సామ్యూల్, బీసీ సంక్షేమ శాఖ అధికారిణి శైలజ, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ శ్రీరాం, ప్యాక్స్ చైర్మన్ మేకల సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## మన ఊరు - మన బడి పనులు మార్చ్ చివరి నాటికే పూర్తి చేయాలి



### కలెక్టర్ సిక్తా పట్నాయక్

**ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ**

మన ఊరు-మన బడి పనులు మార్చ్ చివరి నాటికీ పూర్తి చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ గట్ల నర్సింగాపూర్, భీమాదేవర పల్లిలో మన ఊరు-మన బడి పథకం కింద కేటాయించిన పాఠశాలల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొన్నేళ్లుగా ఎలాంటి సదుపాయాలను నోచుకోని ప్రభుత్వ పాఠశాలలను బాగుచేయడానికి తీసుకొచ్చిన గొప్ప పథకం మన ఊరు-మన బడి అని అన్నారు. ఈజీఎస్ కింద చేసే పనుల్లో మరుగుదొడ్లు,కిచెన్ షెడ్ నిర్మాణం పూర్తి చేశాకే మిగతా ప్రహారీ, అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆధేశించారు. ఎంపీజీవో, ఎంపివోలు రోజువారిగా పాఠశాలల్లో జరుగుతున్న ఈజీఎస్ పనులను పర్యవేక్షించాలన్నారు. మరో విడత సమావేశంలోపు దాదాపు పనులు పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇప్పటికే పూర్తయిన సివిల్ వర్క్స్‌తో పాటు పెయింటింగ్, సంప్, టాయిలేట్లు, కిచెన్ షెడ్లు, ఫ్లోరింగ్, ఫినిషింగ్ తదితర పనులు పొంత ఇంటి పని తరహాలోనే పాఠశాలలోనూ మౌళిక సదుపాయాల కల్పన ఉండేలా చొరవ చూపాలని సూచించారు. పూర్తయిన పనులను వెంట వెంటనే ఎప్టిఒ(పండు ట్రాన్స్ఫర్ ఆర్డర్స్) లను అప్లోడ్ చేయాలని సూచించారు.పాఠశాల పెయింటింగ్ అంశలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని,ప్రభుత్వం సూచించిన కలర్ కోడ్ రంగులు వేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిడి డిఆర్‌డిఏ శ్రీనివాస్ కుమార్, ఎంపిడీఓ భాస్కర్, ఎంఆర్ఓ ఉమా రాణి, ఎంపీపీ అనిత, జడ్పీటీసీ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం భీమదేవర పల్లిలో నర్సరీనీ పరిశీలించారు.

## బాల వికాస లాంటి సేవా సంస్థలపై ఐటీ దాడులు అమానుషం

### బాల వికాసపై ఐటీ దాడులను ఖండించిన

### మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ**

బాల వికాపై ఐటీ దాడులను మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత 25,30 ఏళ్లుగా దేశ,విదేశాల నుంచి నిధులు సమకూరుస్తూ, నిస్వార్థ ప్రజా సేవ చేస్తున్న సంస్థ బాల వికాస పై దాడులు బాధాకరమని అన్నారు.బాల వికాస క్రిస్టియన్ మిషనరీ సంస్థ అవడం వల్లే ఈ ఐటీ దాడులని అన్నారు.ఈ ఐటీ దాడులు కక్ష్యసాధింపు చర్యలే అన్నారు.లౌకిక,ప్రజా స్వామిక దేశంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మత రాజకీయాలకు పాల్పడుతోందని అన్నారు.ఇలాంటి దాడులతో బాల వికాస లాంటి సంస్థల నిస్వార్థ ప్రజా సేవలను బిజెపి ప్రభుత్వం అడ్డుకోవాలని చూస్తున్నదని అన్నారు.భయభ్రాంతులకు గురిచేయడం ద్వారా ఆ సంస్థ సేవలను అపగలమా? ఎందరో ప్రముఖులు ప్రశంసించిన బాల వికాస సంస్థ పై ఐటీ దాడులు అవమానకరమనీ అన్నారు.

## వేసవిలో త్రాగునీటి ఎద్దడి రాకుండా చూడాలి

### జిల్లా కలెక్టర్ శశాంక



**మహబూబాబాద్,మార్చి15,ప్రభాతవార్త:**

వేసవిలో త్రాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ కె.శశాంక ఆదేశించారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో త్రాగునీటి సరఫరాపై మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, అదనపు కలెక్టర్ అభిలాషఅభినవ్ లతో కలసి సమ్మర్ యాక్షన్‌ప్లాన్‌పై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వేసవిలో త్రాగునీటి కొరత రాకుండా అధికారులు ప్రణాళికబద్ధంగా కృషిచేయాలని, ప్రత్యమ్నాయపద్ధతుల ద్వారా త్రాగునీరు అందించేందుకు ముందస్తు ప్రణాళికలు రూపొదించుకోవాలన్నారు. మున్సిపాలిటిలో పెరిగిన మంచినీటి కనెక్షన్‌లు, వేసవిలో ఉష్ణోగ్రత వంటివి దృష్టిలో పెట్టుకొని త్రాగునీరు వృదాకాకుండా పర్యవేక్షించాలని అదేవిధంగా చౌర్యం కాకుండా ఎన్ఫోర్స్‌మెంట్ చేపట్టాలన్నారు. ప్రతి 15రోజులకు ఒకసారి బావులు, బోరుల నుండి సరఫరా చేసే నీటిని పరిక్షించాలన్నారు. మున్సిపల్ అధికారులు వార్డుల వారిగా పర్యటించి సమస్యలు, ఇబ్బందులు గుర్తించాలన్నారు. వాటిని పరిష్కరించేదిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, మిషన్‌భగీరథ గ్రేడ్ ఇంజనీర్ సురేందర్, పబ్లిక్‌హెల్త్ ఇంజనీర్ రంజిత్‌కుమార్, విద్యుత్ మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ ఆసుపత్రిపైసమీక్ష:**

అనంతరం జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని అందంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. ముందుగా ఆసుపత్రి డ్రైనేజీని సరిచేయించాలని, మురుగునీరు ఎక్కడ నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రిభవనానికి రంగులు వేయించాలని, ఆవరణమద్యలో ఫౌంటెన్ నిర్మించేందుకు అర్కిటెక్చర్‌తో డిజైన్ తీసుకోవాలన్నారు. హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలని, జన ఔషది తరలించి జనరిక్ స్టోర్‌లను కూడా ల్యాబ్‌లవైపు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జనరల్ ఆసుపత్రి పర్యవేక్షకుడు వెంకట్రాములు, డిప్యూటి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకట్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షల సరళిని పరిశీలించిన కలెక్టర్





**జనగామ టౌన్, మార్చి15 ప్రభాతవార్త :**

జనగామ జిల్లాకేంద్రంలో బుధవారం నుంచి ప్రారంభమైన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షల సరళిని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా జనగామ పట్టణంలోని ఏబీవీ డిగ్రీ కాలేజీ, ఎస్ఆర్ ఒకేషనల్ జూనియర్ కళాశాల, ప్రెస్టన్ జూనియర్ కళాశాలలను జిల్లా కలెక్టర్ శివలింగయ్య డీఐఈవో బైరి శ్రీనివాస్‌తో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా విద్యార్థుల పరీక్షాకేంద్రంలో ఏర్పాటు చేసిన సౌకర్యాలు తదితర అంశాలను పరిశీలించారు. అదేవిధంగా జనగామ పట్టణంలోని గాయత్రి ప్రభుత్వ జూనియర్ కళాశాలను అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ ఐఏఎస్ సందర్శించి పరీక్షల సరళిని పరిశీలించారు.